**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

నిరంతర వార్తా ప్రవాహం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:303 | బుధవారం జూన్ 4 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు

**పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.**



అమరావతి: పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు.
మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు.

## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం..




2లో..

## పది ఫలితాల్లో మానుకోట టాప్



2 లో

## అత్యంత పారదర్శకంగా 'భూభారతి': డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం: రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.
పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. 2లో..





» తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలోని ములుగుమాడులో జరిగిన రెవెన్యూ సదస్సులో 'భూభారతి' చట్టం గురించి మాట్లాడారు.
» రైతులకు అత్యంత పారదర్శకంగా, ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం




### పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పథకంలో భాగంగా ములుగు జడ్పీ కార్యాలయ ఆవరణలో నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.
- రానున్న మేడారం మహాజాతర కోసం 135 కోట్ల పనులు చేపడుతున్నామని, ఇప్పటికే 35 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.
- పర్యాటక అభివృద్ధిలో భాగంగా 6 కోట్లతో పలు జంక్షన్లలో సింబల్స్ ఏర్పాటు చేస్తున్నారు.
- 5 కోట్లతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తి చేయనున్నారు.

మిగతాది 2లో

## 5న విచారణకు హాజరు కాలేను!



మరో గడువు ఇవ్వాలని కోరిన మాజీ సీఎం కేసీఆర్

2 లో

## డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అమెరికా పర్యటన కొనసాగుతోంది.



మిగతాది 2లో

## గోవధ నిషేధ చట్టం పటిష్ఠంగా అమలు చేయాలి: వీహెచ్‌పీ




మిగతాది 2లో

# సంపాదకీయం

## పాక్‌కు సింధు జలాలు... ఇంకానా

భారతదేశ సమగ్రతను, భారతీయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'.. మన సైనిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఉన్మాదానికి ప్రతీకారంగా.. మే 7వ తేదీ తెల్లవారుజామున (6వ తేదీ అర్ధరాత్రి తర్వాత), 9వ తేదీన పాకిస్థాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలు లక్ష్యంగా సంధించిన మిసైళ్లు, పాక్ సైనిక స్థావరాలపై జరిపిన మెరుపుదాడులకు యావత్ ప్రపంచం సాక్షీభూతంగా నిలిచింది. 'ఆపరేషన్ సిందూర్' విషయంలో భారతదేశం చూపించిన పరిపక్వతకు, స్పష్టతకు యావత్ ప్రపంచం జేజేలు పలికింది. బ్రహ్మోస్, స్కాల్ప్ మిసైళ్లను వాడుతూ.. ఎస్%-%400, ఆకాశ్ ద్వారా వైమానిక రక్షణ వ్యవస్థతో స్వీయరక్షణ చేసుకుంది.

పహల్గాం ఘటన జరిగిన మూడురోజుల లోపే సింధుజలాల ఒప్పందాన్ని నిలిపేస్తున్నట్లు భారతదేశం చాలా స్పష్టంగా తెలియజేసింది, కఠినంగా వ్యవహరించింది. 'ఆపరేషన్ సిందూర్'కు తాత్కాలిక విరామం ఇస్తూ.. కాల్పుల విరమణకు అంగీకరించిన సందర్భంలోనూ 'సింధు జలాల ఒప్పందం' నిలుపుదలపై యథాతథస్థితిని కొనసాగించింది. 1965, 1971 (బంగ్లాదేశ్ ఏర్పాటు సందర్భంగా), 1999 (కార్గిల్), 2001 (పార్లమెంటుపై దాడి), 2008 (ముంబైపై ఉగ్రదాడి), 2016 (యురీ), 2019 (పుల్వామా) ఘటనల సందర్భంలోనూ భారత్, పాక్ మధ్య తీవ్రస్థాయిలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పటికీ సింధునదీ జలాల ఒప్పందంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ పహల్గాం ఉగ్రదాడి తర్వాత, దేశవ్యాప్తంగా ఉద్విగ్న వాతావరణం నెలకొనడం, ఇరుదేశాల మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించిన సందర్భంలో మోదీ సర్కారు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ గొప్ప నిర్ణయం తీసుకుంది.

భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన తొలినాళ్లలో జరిగిన ఓ చారిత్రక తప్పిదమే ఈ సింధు జలాల ఒప్పందం. నాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, నాటి పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ 19 సెప్టెంబర్ 1960లో సద్భావనాపూర్వక ఒప్పందంగా దీనిపై సంతకాలు చేశారు. సింధు జలాల ఒప్పందం (ఇండస్ వాటర్ ట్రీటీ)లో భాగంగా.. సింధు నది, దాని అయిదు ఉప నదుల జలాల్లో.. 80 శాతం పాకిస్థాన్, 20 శాతం భారత్ వినియోగించుకోవాలి. పాకిస్థాన్‌కు సింహభాగం నీటిని అప్పగిస్తున్నందుకు బదులుగా రావి, బియాస్, సట్లేజ్ నదుల నీటిని భారత్, సింధు, జీలం, చీనాబ్ నదుల నీటిని పాకిస్థాన్ వినియోగించుకోవాలని ఒప్పందంలో పేర్కొన్నారు.

రావి, బియాస్, సట్లేజ్ నదుల నీటిని భారత్ వాడుకుంటున్నందున.. పాకిస్థాన్ భూభాగంలో ఈ నదీ పరివాహక ప్రాంతంలో జీలం, సింధు, చీనాబ్ నదులకు లింక్ కెనాళ్ల నిర్మాణ ఖర్చులుగా రూ.83.3 కోట్లను భారతదేశం భరించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది రూ.8వేల కోట్లతో సమానం. ఆ తర్వాత ప్రపంచ బ్యాంకు జోక్యంతో పాకిస్థాన్‌కు మరో రూ.400 కోట్ల నిధులు అందాయి. అదే సమయంలో భారతదేశం.. కెనాళ్ల నిర్మాణానికి రూ.100 కోట్ల సొంత నిధులను ఖర్చు చేసుకోవాలని ఒప్పందంలో పేర్కొన్నారు. ఇందుకోసం భారత్‌కు ప్రపంచబ్యాంకు కేవలం రూ.30కోట్ల నిధులను ఇచ్చింది. అది కూడా రుణంగానే. ఈ ఒప్పందం పాకిస్థాన్‌కు అనుకూలంగా ఎంత ఏకపక్షంగా సాగిందో చెప్పేందుకు ఇదొక ఉదాహరణ మాత్రమే. ఈ ఒప్పందంపై నెహ్రూ సంతకం చేయడంపై అప్పుడే కాంగ్రెస్ నాయకులతో పాటు దేశవ్యాప్తంగా బహిరంగంగా అసంతృప్తి వ్యక్తమైంది. 30 నవంబర్, 1960 నాడు.. సింధుజలాల ఒప్పందంపై పార్లమెంటులో చర్చ సందర్భంగా.. కాంగ్రెస్ ఎంపీ హరీశ్‌చంద్ర మాథుర్ మాట్లాడుతూ.. టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన కథనాన్ని ప్రస్తావిస్తూ.. 'ఈ ఒప్పందంలోని ప్రతి అంశం వివాదాస్పదమే. పాకిస్థాన్ ఆకాంక్షలను పూర్తి చేసేందుకు భారతదేశం తన ప్రయోజనాలను పణంగా పెట్టి మరీ డబ్బులు వెచ్చిస్తోంది' అని గుర్తు చేశారు. నాటి వాస్తవ పరిస్థితిని హరీశ్‌చంద్ర మాథుర్ మాటలు కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయి. దీనికితోడు భారత్, పాకిస్థాన్, ప్రపంచ బ్యాంకు మధ్య జరిగిన ఈ త్రైపాక్షిక ఒప్పందానికి భారతదేశమే చాలా రాయితీలు ఇచ్చింది. అందుకు ప్రతిఫలంగా మనకేమీ దక్కలేదు. ఇది సింధునదీ జలాల ఒప్పందంలో భారతదేశానికి జరిగిన తీవ్రమైన అన్యాయం.

ఇదే భావన.. నాడు పార్టీలకు అతీతంగా ప్రతి పార్లమెంటు సభ్యుడు ఎలుగెత్తి చాటారు. ఈ ఒప్పందం కారణంగా రాజస్థాన్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. చాలామంది సభ్యులు 1948లో దేశ విభజన సమయంలో జరిగిన ఒప్పందాలను ప్రస్తావిస్తూ అప్పటికే వినియోగంలో ఉన్న కెనాళ్ల ద్వారా భారత్ నుంచి పాకిస్థాన్‌కు నీటి సరఫరాకు అంతరాయం ఉండకూడదని, కొన్నాళ్లపాటు ఇలాగే నీటి సరఫరా జరగాలని పేర్కొన్న అంశాన్ని గుర్తుచేశారు.

## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం..

మొదటిపేజీ తరువాయి

కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది.

కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది.

ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు.

ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

## 5న విచారణకు హాజరు కాలేను!

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం బ్యారేజీల్లోని అవకతవకలపై విచారణ చేస్తున్న కమిషన్ ఎదుట ఈ నెల 5న హాజరు కాలేనంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్‌కు విన్నవించారు. మరో తేదీన వస్తానని, గడువు ఇవ్వాలని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్‌ను కోరారు. దీంతో కమిషన్ సానుకూలంగా స్పందించి... ఈ నెల 11న రావాలని సూచించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ మే 19న మాజీ సీఎం కేసీఆర్, నాటి మంత్రులు ఈటల రాజేందర్(ఆర్థిక), తన్నీరు హరీశ్‌రావు(నీటిపారుదల)లకు నోటీసులు పంపింది. 5న కేసీఆర్, 6న ఈటల, 9న హరీశ్‌రావులు హాజరుకావాలని సూచించింది. ఈ క్రమంలో కమిషన్ ఎదుట హాజరై తమ బాణీ వినిపించేందుకు కేసీఆర్, హరీశ్‌రావులు సన్నద్ధమయ్యారు. ఒకటికి రెండుసార్లు వారిద్దరూ సమావేశమై విచారణలో వివరించాల్సిన అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇంతలో కేసీఆర్ విచారణకు మరో తేదీని కోరారు.

మరోవైపు కాళేశ్వరం విశిష్టతను పార్టీ శ్రేణులకు, ప్రజలకు తెలియజేయాలని భారాస నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మీడియాకు తెలంగాణభవన్‌లో హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు నిర్ణయించగా చివరి సమయంలో వాయిదా వేశారు.

రేపు హైదరాబాద్‌కు జస్టిస్ ఘోష్: కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ బుధవారం సాయంత్రం కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ఐదు నుంచి మలిదశ విచారణ ప్రక్రియను ప్రారంభించనున్నారు.

## డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.


ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్ (ఇర్వింగ్)లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశంలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు.

డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో కోపెల్ సిటీ కౌన్సిల్ మెంబర్ రమేశ్ ప్రేమ్ కుమార్, ఎన్ఆర్ఐ భారాస అమెరికా విభాగం అధ్యక్షుడు తన్నీరు మహేశ్, ఎన్ఆర్ఐ భారాస గ్లోబల్ కన్వీనర్ బిగాల మహేశ్, నేతలు ఎల్.రమణ, తాతా మధు, గ్యాదరి బాలమల్లు, నవీన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్క సుమన్, గువ్వల బాలరాజు, గండ్ర వెంకటరమణారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గాదరి కిశోర్, క్రాంతి కిరణ్, పైలట్ రోహిత్‌రెడ్డి, కోరుకంటి చందర్, నోముల భగత్, బానోతు చంద్రావతి, గండ్ర జ్యోతి, దామోదర్, జాన్సన్ నాయక్, అమరేందర్‌రెడ్డి, రఘువీర్‌సింగ్, యుగంధర్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, అభిలాష్ రంగినేని, సోమ ఉపేందర్‌రెడ్డి, వంశీరెడ్డి, అరవింద్‌రావు తక్కెళ్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధ చట్టం పటిష్ఠంగా అమలు చేయాలి: వీహెచ్‌పీ

మొదటిపేజీ తరువాయి




దేశంలో గోవధ నిషేధ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) పిలుపునిచ్చింది. అక్రమంగా నిర్బంధించిన గోవులను విడిపించి గోశాలలకు తరలించేందుకు సోమవారం వీహెచ్‌పీ చేపట్టిన 'ఆపరేషన్ గోమాత..చలో పాతబస్తీ' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. వీహెచ్‌పీ రాష్ట్ర కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఆపరేషన్ గోమాత కార్యక్రమంలో వీహెచ్‌పీ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, గోరక్ష విభాగ్ ప్రాంత ప్రముఖ్ రమేశ్‌జీ, బజరంగ్‌దళ్ పూర్వ అధ్యక్షుడు సుభాష్ చందర్, అఖిల భారత గోశాల ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ గురుస్వామి, తెలంగాణ గోశాలల అధ్యక్షులు విజయరామ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో గోవధ జరుగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెక్‌పోస్టులను దాటుకుని నగరానికి గోవులు ఎలా చేరుకున్నాయని ప్రశ్నించారు. ఈ విషయంలో పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సుల్తాన్‌బజార్ ఎస్సై మధుసూదన్ ఫిర్యాదు మేరకు పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలపై వీహెచ్‌పీ ప్రతినిధులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ నరసింహ పేర్కొన్నారు.

## అత్యంత పారదర్శకంగా 'భూభారతి': డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

## ప్రతి రైతుకు భూదార్ నంబర్ ఇస్తాం. .మీ భూములకు కాపాలదారుగా వీఆర్వోను పెడ్తాం: పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

ప్రతి రైతుకు ఒక భూధార్ నెంబర్ ఇస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఖమ్మంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో మాట్లాడిన ఆయన..ఈ రోజు నుంచి అధికారులే ప్రతి రెవెన్యూ విలేజ్ లో మీ ఇంటికి వచ్చి సర్వే చేస్తారని చెప్పారు. రైతులు ఏ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి రైతు కు ఒక్క భూధార్ నెంబర్.. లైసెన్స్ సర్వేయర్ లను ఇస్తాం. అలాగే ప్రతి రెవెన్యూ విలేజ్ కి ఒక్క విఆర్ఓను ఇస్తామని చెప్పారు. త్వరలోనే 3,556 మంది నియామకం జరగనుందన్నారు. భూములకు రెవెన్యూ అధికారి కాపలా దారుడిగా ఉంటారని చెప్పారు.

దేశానికి మాణిక్యం వంటి చట్టం భూ భారతి. దేశ వ్యాప్తంగా సర్వే చేసి ఈ పథకం తీసుకొచ్చాం. ఒక్క చట్టం అమలు చేసేటప్పుడు ముందుగా దాని విశ్లేషణ కోసం నాలుగు మండలాలు పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్నాం. దేశానికి ఆగస్టు 15 న స్వాతంత్రం వచ్చిన విధంగానే వచ్చే ఆగస్టు నాటికి ధరణి నుంచి విముక్తి కల్పిస్తాం. మీ సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయి . రాష్ట్రంలో 413 రెవెన్యూ గ్రామాల్లో నక్షలు లేవు. అయిదు గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ లుగా అయిదు సంస్థలకు ఇచ్చాం. గత ప్రభుత్వంలో మాదిరిగా ఒక్కరికే ఇవ్వలేదు. ములుగుమాడుకు ఒక్క నక్ష తయారు చేసి ఇస్తాం.

రాష్ట్ర వ్యాప్తంగా భూమి లేకుండా ఉన్నట్లుగా చిత్రికరించారు గత ప్రభుత్వం నేతలు. రైతు బందు కోసం పెద్దల సహకారంతో అక్రమాలు చేశారు. ధరణి పేరుతో అక్రమంగా ఆనాడు ఇందిరమ్మ పేరుతో పేదలకు ఇచ్చిన భూములను తారు మారు చేశారు. భూభారతి రిజిస్ట్రేషన్ వ్యవస్థలో కూడా మార్పులు చేస్తున్నాం. స్లాట్ బుకింగ్ పెట్టి పారదర్కగా చేస్తున్నాం. గత ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలు ఇస్తూ కొత్త పథకాలు ఇస్తున్నామని చెప్పారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

## పది ఫలితాల్లో మానుకోట టాప్

మొదటిపేజీ తరువాయి

మహబూబాబాద్, వెలుగు: ఇటీవల విడుదలైన పది పరీక్ష ఫలితాల్లో మానుకోట టాప్‌లో నిలవడం సంతోషాన్నిచ్చిందని, ఇదే స్థాయిలో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర ఆవతరణ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి, మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లాలో ఈ ఏడాది 3634 మంది లబ్ధిదారులకు రూ.36,4 ,58,144 మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం రైతులకు విత్తనాల పంపిణీ చేపట్టారు. మహబూబాబాద్‌ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, అడిషనల్‌కలెక్టర్ కె.వీర బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు : మంత్రి సీతక్క



మొదటిపేజీ తరువాయి

ములుగు జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగులోని తంగేడు స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కలెక్టర్ దివాకర, ఎస్పీ పి.శబరీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌బానోతు రవిచందర్, అడిషనల్ కలెక్టర్ సంపత్ రావుతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రగతి నివేదిక వినిపించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పథకంలో భాగంగా ములుగు జడ్పీ కార్యాలయ ఆవరణంలో నమూనా ఇందిరమ్మ ఇల్లును మంత్రి సీతక్క ప్రారంభించారు.

ఆ తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రానున్న మేడారం మహాజాతరకు రూ.135 కోట్లతో పనులు చేపడుతున్నామని, ఇప్పటికే రూ.35 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా రూ.6 కోట్లతో పలు జంక్షన్లలో సింబల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రూ.5 కోట్లతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో రూ.కోటిన్నరతో, ఏటూరు నాగారం మండల కేంద్రంలో రూ.కోటితో కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూతన కలెక్టర్ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీని మంత్రి ప్రారంభించారు.

# యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

● సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.03)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-



ఈ నెల 9,10,11 తేదీలలో యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతును జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు.మంగళవారం రోజున భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం, నమాత్ పల్లి, నందనం, బస్వాపురం, హన్మాపురం గ్రామాలలో సిపిఎం పార్టీ జిల్లా క్లాసులను జయప్రదం కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేపట్టడానికి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం ఈ క్లాసులను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సాగు, తాగునీరు సమస్యల పరిష్కారం చేయడంలో, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికీ అనేక మార్కెట్ యార్డులలో వరి ధాన్యం కొనుగోలును ఆలస్యం చేస్తున్నారని,కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాలో డబ్బులు సక్రమంగా వేయడం లేదని వెంటనే విడుదల చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదని వారు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈనెల 9,10,11 తేదీలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్లాసులలో గ్రామ,మండల,జిల్లా నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి,మద్దెపురం బాల్ నర్సింహ, బొల్లెపల్లి లీల, అనాజిపురం శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేష్, కడారి కృష్ణ,నమాత్ పల్లి శాఖ కార్యదర్శి జిట్టా అంజిరెడ్డి, బస్వాపురం శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి డివిజన్ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు

జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 4



కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేపిహెచ్బి డివిజన్లోని ప్రభుత్వాసుపత్రి నిర్మించాలని నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రెండు సంవత్సరాల క్రితం గత మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా 36 కోట్ల రూపాయల వ్యయంతో ఒక ఎకరా 17 గుంటల స్థలం లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించేందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆనాటి మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన పని ఏంటంటే ఫౌండేషన్ రాయి బద్దలు కొట్టడం తప్ప కనీసం ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి నిర్మించాలన్న జ్ఞానం లేదని.. అంతేకాకుండా 3వ ఫేస్ లో ఉన్నటువంటి రమ్య గ్రౌండ్ వద్ద సొంత నిధులతో తాను స్కూల్ నిర్మిస్తానన్నా ఒక్క అడుగు ముందుకు కదలనివ్వడం లేదని ఇప్పటికే కోటి రూపాయలు ఖర్చు చేశామని.. ఆ స్థలం కూడా స్వాధీనం పరుచుకోకుండా తాత్సారం చేస్తున్నారని.. కలెక్టర్ కు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కూడా ముందుకు వెళ్లడం లేదని.. అంటే ప్రజలకు ఉపయోగపడే పనులను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ పని అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని.. అత్యధిక జనాభా ఉండే కెపిహెచ్బి డివిజన్లో ఆసుపత్రి లేక నిరుపేదలు చాలా అల్లాడుతున్నారని అన్నారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆనాడు ప్రజలకు ఉపయోగపడే పనులు కోసం తహతహలాడే వారిని.. అందుకనే రమ్యా గ్రౌండు వద్ద స్కూల్ నిర్మించుకుని దానికి నందమూరి తారక రామారావు పేరు పెట్టేందుకు కూడా అప్పుడు కలెక్టర్ అనుమతి తీసుకున్నారని.. ఈ వంద పడకల ఆసుపత్రి కూడా పూర్తయితే ప్రజలకు ఎంతో మేలు జరిగేదని అన్నారు.. ఎట్టి పరిస్థితుల్లో ఆసుపత్రి నిర్మించి తీరాలని.. లేనియెడల తమ నిరసన ఉదృతం చేస్తామని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.

# నాలాలపై హైడ్రాకు ఫిర్యాదులు షురూ..!

● నాలాల కబ్జాలపై ఫిర్యాదులు మొదలయ్యాయి.

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 4



కూకట్పల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఉన్నా కూడా సోమవారం హైడ్రా ప్రజావాణికి 23 ఫిర్యాదులందాయి. ఇందులో 70 శాతం నాలాల సమస్యలపైన ఫిర్యాదులందాయి. మిగతావి ఎప్పటిలాగే రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపైన ఉన్నాయి. సికింద్రాబాద్, తిరుమలగిరి, భూదేవినగర్లోని సాయిదత్తా గార్డెన్స్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఉద్దేశించిన 225 గజాల స్థలం కబ్జా అయ్యిందని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 2004లోనే జీహెచ్ ఎంసీకి ఆ స్థలాన్ని ఇచ్చి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరినా.. ఫలితం లేకపోయిందని వాపోయారు. శేరిలింగంపల్లి మండలంలోని ఖానామెట్ విలేజ్లో 11/20, 11/21 సర్వే నంబర్లలో 1983లో గురుకుల ట్రస్టు లే ఔట్ వేశారు. అందులోని ప్లాట్లతో పాటు.. రహదారులు కబ్జాకు గురయ్యాయని స్థానికులు ఫిర్యాదుచేశారు. వర్షాకాలం కావడంతో నాలాల కబ్జాల ఫిర్యాదులపై ఎక్కువ దృష్టి పెట్టినా. ఎప్పటిలాగే కొన్ని జనరల్ ఫిర్యాదులను కూడా తీసుకుంటోంది. బేగంపేటలోని చికోటి గార్డెన్స్ ప్రాంతంలో నాలా కుంచించుకుపోవడంతో బృందావన్ అపార్టుమెంట్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. 2020 సంవత్సరంలో వరదలకు సెల్లార్ నీట మునిగింది ఇలా వర్షాకాలం వచ్చిందంటే ఇబ్బందిగా పరిణమిస్తోంది. ఇక్కడి నాలా పొంగి నివాస ప్రాంతాల్లోకి వరద నీరుచేరకుండా చూడాలని అపార్టుమెంటు నివాసితులు ఫిర్యాదు చేశారు. కూకట్పల్లి లోని రంగధాముని చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలతో పాటు.. ఈ చెరువునుంచి ఐడీఎల్ చెరువుకు వెళ్లే నాలా కూడా కబ్జా జరిగిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో భారీ వర్షాలు కురిసినప్పుడు 7 కాలనీలకు వరద ముప్పు పొంచి ఉంటోందని వాపోయారు. వెంటనే ఆక్రమణలను తొలగించి వరద నీరు సాఫీగా వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. హస్మత్పేట నాలా - పికెట్ నాలాలు కుంచించుకుపోవడంతో బేగంపేట పరిసరాల్లో పాయిగా కాలనీ, విమాన్ నగర్, బీహెచ్ ఈఎల్ కాలనీ, అవంతి కాలనీ, రసూల్పురా బస్తీ వరద నీటిలో చిక్కుకుంటున్నాయని స్థానికులు ఫిర్యాదుచేశారు. సైదాబాద్, బాలాజీనగర్లో మురుగు, వరద కాలువలు కబ్జాకు గురయ్యాయని బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఓవైసీ ఆసుపత్రి వద్ద చెరువు నిండితే .. ఆ వరద ఆదర్శనగర్ మీదుగా సరూర్నగర్ చెరువుకు చేరాల్సి ఉండగా.. వరద కాలువ కుంచించుకుపోవడంతో బస్తీలు నీట మునుగుతున్నాయని పేర్కొన్నారు.

# సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేయండి

● బిజెపి ఇలా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వెంకటేశం

జన సముద్రం న్యూస్, కోహెడ, జూన్ 3:(కోహెడ ప్రసాదరావు)



సబ్సిడీ పై విత్తనాలను రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వెంకటేశం అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు శాంపిల్ గా గ్రామంలో ముగ్గురు రైతులకు 50 రూపాయలకే వరి విత్తనాల బస్తాలు అందజేయాలని నిర్ణయించిందని, దీనికంటే రైతులందరికీ సబ్సిడీ ద్వారా విత్తనాలు సరఫరా చేయటం బాగుంటుందని ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు ఇచ్చి రైతులను ఆదుకొన్నాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో వ్యవసాయ పరమైన సబ్సిడీలు ఎత్తేశారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తిరిగి విత్తనాలపై వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీని ప్రవేశపెట్టి రైతులందరికీ ఆసరాగా నిలవాలని ఆయన కోరారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ నుండి గ్రామానికి ముగ్గురి చొప్పున ఒక్కో బస్తా 50 రూపాయలకు శాంపిల్ గా ఇచ్చే వరి బస్తాలకు బదులుగా సబ్సిడీపై రైతులందరికీ అవసరమైన విత్తనాల బస్తాలను అందిస్తే రైతులు హర్షిస్తారని అన్నారు. అలాగే రైతులకు ఆర్థిక భారము తగ్గి మరింత ఉత్సాహముతో కష్టపడి పంటలు పండించేందుకు ముందుకు వస్తారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలను అందించేందుకు పునరాలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇంద్రమ్మ ఇండ్లు నియామక పత్రాలు అందజేసినస్థానిక ఎమ్మెల్యే కుంభం..



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 4:

భువనగిరి పట్టణంలోని స్థానిక ఏకే ఫంక్షన్ హాల్ లో ఇంద్రమ్మ ఇండ్లు నియామక పత్రాలు స్థానిక ఎమ్మెల్యే చేతులమీదుగా 19వ వార్డుకు సంబంధించిన లబ్ధిదారులకు అందజేయడం జరిగినది అదేవిధంగా 19 వార్డు మాజీ కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు తాడు ఆంజనేయులు డిసిఎం చిన్నజ్యోతి డాకూరి ప్రకాష్ మరియు మాజీ కౌన్సిలర్ తాడూరి నరసింహ 20 వర్డ్ మాజీ కౌన్సిలర్ జగన్ నాయకులు తాడూరు బాలకృష్ణ బాలరాజ్ వెంకటేష్ నరసింహ పాల్గొనడం జరిగినది.

# జర్నలిస్ట్ రవీందర్ రెడ్డిని పరామర్శించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.03)
జనసముద్రం న్యూస్



ఆత్మకూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు,జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి తండ్రి అయినా నోముల సీత రామ్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం రోజున జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ ,రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 60 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 3 జూన్



గౌతమ్ నగర్ డివిజన్ 141 మైనంపల్లి హనుమంతన్న ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ దయానంద్ నగర్ లో నివాసం ఉంటున్నటువంటి అంబాల శ్రీనివాస్ గౌడ్ కి అక్షరాల 60 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో బి బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శీను మరియు మాజీ కౌన్సిలర్ ఇంద్ర మరియు గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్ కుమార్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# వెబ్ సిరీస్ ముహూర్తం షాట్ ను కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 4



కూకట్పల్లి 124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలో కృష్ణ ప్రసాద్ ప్రొడక్షన్ లో చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్న నూతన వెబ్ సిరీస్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ లో గల కనకదుర్గమ్మ టెంపుల్ లో తొలిరోజు షూటింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముహూర్తం షాట్ కు కెమెరా స్విచ్ ఆన్ చేసి, వెబ్ సిరీస్ షూటింగ్ ను ప్రారంభించి, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్. సమ్మారెడ్డి. శివరాజ్ గౌడ్. మోజెస్, సత్యనారాయణ, ప్రసాద్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్ వెబ్ సిరీస్ యూనిట్ సభ్యులు హీరో పరమేష్. హీరోయిన్ వర్ణిక. కో డైరెక్టర్ మురళీకృష్ణ దేవకి తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 4

కూకట్పల్లి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పదిహేను లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. కాలనీ లో కొన్ని ఇండ్లు తక్కువ ఎత్తులో ఉండడంతో రోడ్డు నిర్మిస్తే హైట్ పెరిగి వర్షాకాలంలో ఇబ్బంది అవ్వుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ వరద నీరు ఇండ్లలోకి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మరేళ్ల శ్రీనివాస్, జి.రవి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, సంగమేష్, అగ్రవాసు, మోజెస్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, గౌస్, శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ఆటో ని ఢీకొన్న ఆయిల్ ట్యాంకర్

● తృటిలో తప్పిన ప్రమాదం

జనసముద్రం న్యూస్ జూన్ 4





పెద్ద ప్రమాదం త్రుటిలో తప్పింది. గ్యాస్ సిలిండర్ లతో వెళ్తున్న ట్రాలీ ఆటోని వరంగల్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ మండలంలోని సింగపూర్ గ్రామ శివారులో ఢీకొట్టింది. దీంతో ట్రాలీ నడిరోడ్డుపై బోల్తా కొట్టింది. అందులో ఉన్న గ్యాస్ సిలిండర్ లు చెల్లాచెదురు అయ్యాయి. కొన్ని సిలిండర్ లు లీక్ అయ్యాయి. ట్యాంకర్ డ్రైవర్ తప్పించుకొని పారిపోయే యత్నం చేయగా ట్యాంకర్ టైర్ కింద చిక్కుకుపోయింది. ట్రాలీ ఆటో లో ఉన్న ఇద్దరికీ స్వల్ప గాయాలు కాగా స్థానికులు 108 ద్వారా హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సిలిండర్లు చల్లాచెదురు కాక ,ట్యాంకర్ కింద కూడా ఇరుక్కుపోయి పేలకపోవడంతో త్రుటిలో ప్రాణాపాయం తప్పడంతో ఒక్కసారిగా వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘట్కేసర్ లో భూభారతి చట్టం రెవెన్యూ సదస్సు

- కొత్త రెవెన్యూ చట్టం భూభారతి పై అవగాహన కల్పించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా భూ సమస్యల తక్షణ పరిష్కారం
- లక్షలాది సంఖ్యలో ఉన్న ధరణి సమస్యలతో పాటు ఇతర భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు
- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జూన్.03) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం రెవిన్యూ సదస్సులో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపేద్ది సుదీర్ రెడ్డితో,ఏసిపి చంద్రపాణి,మాజీ జెడ్పీ చైర్మన్ మలిపేద్ది శరత్ చంద్ర రెడ్డితో కలిసి పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు లివేముల మహేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఏడాదిలోపు భూ ప్రక్షాళన పూర్తి చేయాలని నిర్ణయించిన కాంగ్రెస్ సర్కార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ,ప్రతి కమతానికి సరిహద్దులతో కూడిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు కొనసాగుతోంది.లక్షలాది సంఖ్యలో ఉన్న ధరణి సమస్యలతో పాటు ఇతర భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా భూ సమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు వేదిక కానున్నా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏడాదిలోపు భూ ప్రక్షాళన పూర్తి చేయాలని నిర్ణయించిన సర్కార్, ప్రతి కమతానికి సరిహద్దులతో కూడిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా భూభారతి సదస్సులు – ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సమస్యల పరిష్కారం భూ సమస్యలకే రెవెన్యూ సదస్సులు : లక్షలాది సంఖ్యలో ఉన్న ధరణి సమస్యలతో పాటు ఇతర భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా భూ సమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు వేదిక కానున్నాయి.ప్రజల వద్దకే రెవెన్యూ : సచివాలయంలో రెవెన్యూ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు.పదేళ్ల బిఆర్?ఎస్ సర్కార్ అనాలోచిత నిర్ణయాలతో రైతుల ప్రమేయం లేకుండానే వారు భూ సమస్యల్లో చిక్కుకున్నారని తెలిపారు..రెవెన్యూ వ్యవస్థలో నాడు చోటుచేసుకున్న తప్పులను సరిచేసి,భూ పరిపాలనను సదస్సుల ద్వారా ప్రజల వద్దకే తీసుకెళ్తున్నామని వెల్లడించారు.నేటి నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.6 వేల మంది సర్వేయర్ల నియామకం :ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.పైలట్ మండలాల్లో ఏకంగా 55 వేల అర్జీలు రావడం క్షేత్రస్థాయిలో భూ సమస్యల తీవ్రతకు అద్దం పడుతోందన్నారు.వచ్చే రెండు నెలల్లో మొదటి దశలో 6 వేల మంది సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు.సాదాబైనామాలకు చెందిన పెండింగ్‌లో ఉన్న 9 లక్షల ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హమైన వాటిని పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.భూ భారతి చట్టంతో 18 రకాలైన భూమి మ్యుటేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు,ఎదులాబాద్ ప్రజా ప్రతినిధులు,ఘట్కేసర్ ప్రజా ప్రతినిధులు పోలీస్ అధికారులు,వివిధ హోదాలో ఉన్న నాయకులు,రైతులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తెలంగాణ సర్కార్ భూభారతి కొత్త రెవిన్యూ చట్టం అవగాహన సదస్సు.

- కొత్త రెవిన్యూ చట్టం రైతులకు చుట్టముగా ప్రతి గ్రామ గ్రామల్లో రెవెన్యూ సదస్సులు



**జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్ 3:**

భూభారతి అవగాహన సదస్సు బావుపేట గ్రామం ఎల్కతుర్తి మండలం హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎలుకతుర్తి మండల తాసిల్దార్ జగత్ సింగ్ ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆరెపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరు సుదర్శన్ . అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు అంబాల ఆర్య రాజ్.. బందెల రమేష్ తాడూరి సదానందం. నన్నే బోయిన రమేష్ . జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ భూభారతి అవగాహన సదస్సు గురించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక చట్టాలను పార్లమెంటులో ప్రధాని మోడీ బిజెపి తీసుకువచ్చి రైతులకు వ్యతిరేకంగాచర్యలకు మద్దతుగా అసెంబ్లీలో కేసీఆర్ మద్దతు తెలిపినారు తెలంగాణ రైతులు ప్రజలు ధరణి తో అనేక రకమైన సమస్యలతో జీవన్మరణ సమస్యలను ఎదుర్కొన్నారు ధరణి తెలంగాణ రాష్ట్ర భారత సమితి బి ఆర్ ఎస్ పాలకుల చుట్టముగా ప్రజల భూములు ప్రభుత్వ భూములు అక్రమంగా తప్పుడు పద్ధతుల్లో పట్టాలు పొందినారు. కాంగ్రెస్ తెలంగాణ సర్కార్ భూభారతి చట్టం కొత్త రెవిన్యూ చట్టం రైతులకు చుట్టముగా ప్రతిగ్రామ గ్రామములో రెవెన్యూ సదస్సులతో రైతులకు ఉన్న భూ సమస్యల పరిష్కారముతో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఇచ్చిన ప్రభుత్వ భూముల సంరక్షణతో చెరువులో కుంటలు వాగులు, హైడ్రా చట్టంతో ప్రభుత్వ భూముల కాపాడుకునే ప్రక్రియను సీఎంరేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్స్ రేయింబవళ్లు అధికారులతో సమీక్ష సమావేశాలతో ప్రజల సమస్య పరిష్కారానికి మార్గం భూభారతి చట్టం ద్వారా ప్రజల సమస్య పరిష్కారంలో భాగమే నేడు బావుపేట గ్రామంలో మండల తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్.. ఆర్ ఐ లు సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు వీఆర్ఏలు ఆఫీస్ సబార్డినట్లు మొత్తంగా రెవిన్యూ డిపార్ట్మెంట్ ప్రజల అర్జీలను ప్రత్యేకంగా పరిశీలనాత్మకంగా పరిష్కార మార్గముగా చేయుచున్నారు అంటే దీనికి కారణం పరిపాలన దక్ష ప్రజా సమస్యల పరిష్కారానికి కంకణా బద్ధులైన హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రావణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలో జరుగుతుంది ప్రజలు దీన్ని హర్షిస్తున్నారు.

# భూభారతి నూతన రెవిన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.దమ్మపేట**

తెలంగాణ రాష్ట్రంలో గతంలో అమలులో ఉన్న ధరణి వ్యవస్థ వల్ల అనేకరకాల అన్యాయాలు భూ సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారు భూముల రిజిస్ట్రేషన్లు హక్కుల నిర్ధారణ రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకపోవడంతో రైతులు భూస్వాములు ఇబ్బందులకు గురయ్యారు ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత భూభారతి అనే కొత్త పారదర్శకమైన ప్రజల మేలు కాంక్షించే చట్టాన్ని తీసుకువచ్చింది ఈ చట్టం పైలట్ ప్రాజెక్టులుగా కొన్ని మండలాల్లో విజయవంతంగా అమలై ప్రజల మద్దతు పొందింది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3వ తేది నుంచి 20వ తేది వరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాలలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ సదస్సులలో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధివిధానాలు వివరించబడతాయి గత చట్టం వల్ల నష్టపోయిన వారు అన్యాయానికి గురైన వారు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో పంచాయతీ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చు వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమం భాగంగా అశ్వారావుపేట



నియోజకవర్గం దమ్మపేట మండలం రాచూరుపల్లి నాచారం గ్రామపంచాయతీ కార్యాలయాలలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ అవగాహన సదస్సులలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భూభారతి రెవెన్యూ చట్టం యొక్క విధివిధానాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా మల్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించి త్వరగా నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి. డిప్యూటీ తహసిల్దార్ వాణి ఆర్ఐలు వీరస్వామి. బిక్షమయ్య , సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ , పిఏసీఎస్ చైర్మన్ ఎల్లిన రాఘువరావు , జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి , శ్రీరాముల ప్రసాద్ , సోయం మల్లికార్జునరావు , బుద్దే కోటేశ్వరరావు , రావు గంగాధరరావు , చీకటి శ్రీనివాసరావు , చిన్నశెట్టి యుగంధర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మేలైన విత్తనాల అవగాహన సదస్సు

- ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీబీ డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్



**జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్ 3:**

ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాజకుమార్ అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో మేలైన విత్తనాల అవగాహన సదస్సు జరిగినది.ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీబీ డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ వ్యవసాయదారులు పండించే పంటలకు మేలైన చీడపీడలకు తట్టుకుని ఎక్కువ దిగుబడులను వచ్చే నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలియజేసినా రు.ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వచ్చిన వరి వంగడాలు మరియు కంది విత్తనాలు గ్రామానికి ఇద్దరు రైతులను ఎంపిక చేసుకుని పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అను షాప్ ఏ ఈ ఓ లు తిరుపతి పూర్ణ చందు రోజా అంజలి మరియు అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు

## భూ భారతి రెవిన్యూ సదస్సులకు హాజరైన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

- భూపరమైన సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తాం
- మనకి ఆధార్ కార్డు ఉంది,ఇప్పుడు భూ యజమానికి భూధార్ కార్డు వస్తుంది
- మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.3) జనసముద్రం న్యూస్**

ఘాట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం మరియు ఎదులబాద్ లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డిలతో కలిసి హాజరైనారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ భూపరమైన సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తాం,భూమి అంటే ఆత్మగౌరవం ఆభూమి సమస్యల్లో ఉంటే పంచాయతీల్లో ఉంటే ఇబ్బందులు ఉంటాయి.గ్రామాల్లో ప్రధాన సమస్య ధరణి లో మా పేరు తప్పుగా పడింది ఆ సమస్య పరిష్కారం చేయాలని మాకు వినతులు వస్తుండేవి.రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ధరణి స్థానంలో భూ భారతి తీసుకొస్తామని హామీ ఇచ్చాం.ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తెచ్చారు.మనకి ఆదార్ కార్డు ఉంది,ఇప్పుడు భూ యజమానికి భూధార్ కార్డు వస్తుంది.భూనక్ష భూహక్కులు మీకు కల్పిస్తున్నాం.భూమిపై అందరికీ అవగాహన కలగాలి.భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం.రెవెన్యూ పరమైన సమస్యలు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకోవచ్చి పరిష్కారం చేసుకొని రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా పేరు తెచ్చుకుందాం అని ప్రజలకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్,మున్సిపల్ మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు పట్టా పంపిణి చేసిన ఎమ్మెల్యే



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 4**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మన ప్రియతమ నాయకుడు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పట్టణంలో ఏకే ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది . అదేవిధంగా భువనగిరి మండలం వడపర్తి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి మండల కార్యదర్శి ఉడుత ధనకోటి యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు జిన్న సత్తయ్య మరియు చిలువేరు శ్రీనివాస్ తుమ్మల ఆంజనేయులు మంత్రి రమేష్ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## నాణ్యమైన విత్తనం రైతన్న కు నేస్తం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ



**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం.జూన్ 3**

గంగారం మండలం లోని రైతు వేదిక లో ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన నాణ్యమైన విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఏ వో వేణు యాదవ్ ఆధ్యర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మరియు కేవికే మల్యాల శాస్త్రవేత్త రాంబాబు చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. వరి డబ్లు జి ఎల్ -44.1246.1355 రకాలను పేసరు విత్తనాలు ఎమ్ జి జి -385 రైతులు ఈశం నాగేశ్వర్ రావు.సమ్మయ్య.బాలు.రాజు.సారయ్య మరికొందరు రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రతి పంటలో రైతులు విత్తనాలు వాడినప్పుడు దిగుబడులు 10-15 శాతం వరకు పొందవచ్చని రైతు సోదరులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన ధ్యార సేకరించుకుని సాగు చేసే టప్పుడు కొన్ని మెలకువలు పాటిస్తే ముఖ్యంగా వరి. పేసరు. మినుము.వేరుశనగ వంటి స్వపరగా సంపర్కం జరిగే పంటల్లో అదే వితనాన్ని 2నుంచి 3 సం.రల వరకు వాడవచ్చని పంటల సాగు లో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సం.రం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు అని అన్నారు.ఎంపిక చేసిన రైతులకు విత్తనోత్పత్తి పై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు సలహాలు చూచనాలు ఇస్తారని ఈ పథకం ధ్యారా రానున్న రెండు.మూడు సం. రాలలొ ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర విత్తన భద్రతలో దేశంలోనే మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాళ్ళన్నదే ముఖ్య ఆశయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్ వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు ఎమ్.కిషోర్ కుమార్ ధరణేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వం మరో అలర్ట్..! వీళ్లు ఇళ్లలో నుంచి అస్సలు రావొద్దు..!

**జనసముద్రంన్యూస్, జూన్ 3**

ఏపీలో కరోనా కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయని ప్రభుత్వం ఇవాళ ప్రకటించింది. రాష్ట్రంలో పెరుగుతున్న కరోనా కేసులతో వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఉందని, కాబట్టి తాము అందిస్తున్నట్లు సూచనల్ని పాటించాలని మంత్రి కొలుసు పార్థసారధి ప్రకటించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ మేరకు ప్రజలతో పాటు వైద్యులు, ఆస్పత్రులు, వృద్ధులు, గర్భిణీలకు పాటించాల్సిన సూచనలు వెల్లడించారు. దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్ననందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దని, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్ పోర్టులో సోషల్



డిస్టెన్స్, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వృద్ధులు, గర్భవతులు ఇళ్ల నుంచి అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని తెలిపారు. విదేశాల నుంచి వచ్చిన వారు కొవిడ్ టెస్ట్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. మాస్కులు, పీపీ,ఈ కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పార్థసారధి వైద్యాధికారుల్ని ఆదేశించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కోవిడ్ ను ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, మెరుగైన వైద్యానికి వైద్యపరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులకు ఆదేశించారు. ప్రత్యేక పర్యవేక్షణతో సమన్వయంతో అధికారులు పనిచేయాలన్నారు. కోవిడ్ ను ఎదుర్కోవడానికి గ్రామ, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకొనేలా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రజలంతా మాస్క్, శానిటేషన్, తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చున్నారు.

# 7న కోనరాజుపల్లెలో శ్రీ అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవం

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, జూన్ 3:**

ఒంటిమిట్ట మండలం కోన రాజు పల్లె అరుంధతి వాడలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఉదయం 10:30 గంటలకు సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు దాతలు సహకారంతో12 గంటలకు అన్నదానం ఏర్పాటు చేశారు మధ్యాహ్నం 1:00 నుండి ఓల్డ్ వృషభరాజ్యములచే మండలాలు పోటీలు నిర్వహించనున్నారు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సౌజన్యంతో బండలాగుడు



పోటీల్లో మొదటి బహుమతి 50 వేల రూపాయలు ప్రకటించారు రాజంపేట గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంబావు వెంకటరమణ సౌజన్యంతో ద్వితీయ బహుమతి 40 వేల రూపాయలు ప్రకటించారు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ల సౌజన్యంతో తృతీయ బహుమతి 30 వేలు ఇవ్వనున్నారు కోన రాజు పల్లెకి చెందిన మహేష్ నాయుడు సౌజన్యంతో నాలుగో బహుమతి 20 వేలు ఇవ్వనున్నారు అమ్మవారి పల్లి చెందిన నితీష్ రెడ్డి టైగర్ సుబ్బయ్య యాదవ్ సౌజన్యంతో 5వ బహుమతి 10వేల రూపాయలు ప్రకటించారు అమ్మవారి పలికిందిన ఎర్రయ్య సౌజన్యంతో ఆరో బహుమతి 5000 రూపాయలు ఇవ్వనున్నారు అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవాల్లో భక్తులు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు

# ట్రస్టు నిబంధనకు వ్యతిరే కంగా పనిచేస్తూ ఆదివాసీలకు మోసగిస్తున్న ఆదివాసీ ట్రస్టు కార్యకలాప ల పై విచారణ చెయ్యాలీ

- రాష్ట్ర ఆదివాసీగిరిజన సంఘండిమాండ్!!

**అల్లూరి జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 4**

చింత పల్లి–అల్లూరి జిల్లా ఉద్యోగం ఇప్పిస్తామని ఆదివాసుల నుండి వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలి ట్రస్టు పేరుతో ఆదివాసులకు మోసగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర డిమాండ్ పాడేరు ఏజెన్సీలో ఆదివాసీ ట్రస్టు పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి ఆదివాసులకు మోసగించారని న్యాయం చేయాలని నిన్న చింతపల్లిలో ఏజెన్సీ స్పెషల్ డీఎస్పీ సాధన కై జరిగిన జీపు జాత ర సభలో ఆదివాసులు పిర్యాదు చేశారని ఆదివాసీ ట్రస్టు పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి మోసగించి నట్లు ఆదివాసులు పిర్యాదు చేశారు ట్రస్టు నిబంధనలు ప్రకారం ట్రస్టు సేవ కార్యక్రమాలు చెయ్యాలి



తప్ప లక్షలాది రూపాయలు ఉద్యోగాలు ఇస్తామని ఎలా వసూలు చేస్తారని ప్రశ్నించారు ట్రస్టు నిబంధనలు వ్యతిరేకంగా ఆదివాసీ ట్రస్టు కార్యక్రమాలు జరుగుతుందని ప్రభుత్వం జోక్యం సేసుకుని పోలీసులు విచారణ జరిపి బాధ్యులపైకఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ట్రస్టు నుండి మోసపోయిన ఆదివాసులకు ట్రస్టు నుండి తిరిగి డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు ట్రస్టు నిబంధనలు ప్రకారం సేవ కార్యక్రమాలు తప్ప వ్యాపార కార్యక్రమాలు చెయ్యరాదు ట్రస్టు వారు ఆదివాసుల నుండి వసూలు చేసిన డబ్బులు బిట్ కాయిన్స్ వ్యాపారాలు ఆన్లైన్ బిజినెస్ కుడా చేస్తున్నట్లు ఆదివాసులు పిర్యాదు ఇచ్చారు ట్రస్టు ద్వారా ఉచితంగా చదువు,ఉద్యోగం,గ్రామాల అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలు డబ్బులు వసూలు చేసి మోసగించరాని ఆదివాసులు పిర్యాదు ఇచ్చారు ప్రభుత్వం పోలీసులు జోక్యం చే సుకుని ట్రస్టు నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తూ ఆదివాసులకు మోసగిస్తున్న ఆదివాసీ ట్రస్టు కార్యక్రమాలపై విచారణ జరపాలని ఆదివాసులనుండి వసూలు చేసిన లక్షలాది రూపాయలు డబ్బులు ఇప్పించాలని ఆదివాసులకు మోసగిస్తున్న వారిపై చర్యలు తీసుకూని అమాయక ఆదివాసులకు న్యాయం చేయాలని ఆదివాసీగిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి ట్రస్ట్ బాధితులు. వైస్ చైర్మన్. కొయ్యం చిన్నబ్బాయి . కార్యదర్శి. మండలం బాలయ్య. చిక్కుడు అశోక్, తోపాటు బాధితులు ఉన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు ధనుర్జయ్ చిరంజీవి , బాలయ్య పాల్గొన్నారు

# మురుగు కాలవలు శుభ్రం చేయండి- పల్నాడు జిల్లా కలెక్టర్

**జన సముద్రం న్యూస్ నరసరావుపేట (బ్యూరో) జూన్ 3.**

ఈనెల 6 నుంచి 14 వరకు జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి డ్రైన్ల శుభ్రత, అలాగే 4, 5 తేదీల్లో నీటి ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ ప్రక్రియలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.యస్ సమావేశ మందిరంలో మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇతరులతో వాతావరణ మార్పుల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెక్టార్, హైజీన్ యాప్‌లో వివరాలను త్వరితగతిన అప్‌లోడ్ చేయాలని, మండల పరిషత్ అధికారులు నిర్లక్ష్యం వీడి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాన్సూన్ సీజన్ ఈ నెల 12 నుంచి ప్రారంభమయ్యే నేపథ్యంలో, వృద్ధులు,





చిన్న పిల్లల్లో రోగనిరోధక శక్తి తగ్గుదల వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి నిల్వలో దోమలు చేరకుండా, దోమకాటు నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజూ చెత్త సేకరణ చేపట్టి, సంబంధిత వివరాలను అప్‌లోడ్ చేయాలని, పైప్‌లైన్‌లను పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. మండల అధికారులు తమ సిబ్బందితో తరచూ సమీక్షలు నిర్వహించాలన్నారు. కోవిడ్ మహమ్మారి విస్తరణ నేపథ్యంలో అనుమానితులు పరీక్షలు చేయించుకోవాలని, జిల్లాలో ర్యాపిడ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 5న నాగార్జున సాగర్ వద్ద 10,000 మందితో, 4న అనుపు వద్ద 1,000 మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే మాట్లాడుతూ, సిటిజన్ రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేసి లక్ష్యాలను చేరుకోవాలని, మరింతమందికి శిక్షణ ఇచ్చి సుశిక్షితులుగా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.వి. రవి, డి.సి.హెచ్.యస్ డా. ప్రసూన, డి.ఎల్.డి.ఓ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరుగనున్న “పీడ విరగడై ఏడాది” కార్యక్రమం : గంధం మల్లయ్య

**జనసముద్రంన్యూస్, జూన్ 3, వెల్దుర్తి మండలం**

నేటికి అనగా జూన్ 4వ తేదీ కి దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వం పీడ విరగడై ఏడాది అయిన సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈరోజు(4.6.2025) రాత్రి వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో “పీడ విరగడై ఏడాది” కార్యక్రమంలో భాగంగా ఇంటి ముంగిళ్ళను రంగవల్లుల తో అలంకరించి, దీపాలను వెలిగించి సంక్రాంతి, దీపావళి



జనసేన

ఉత్సవాలతో కలిసి వేడుకలు జరుపుకుందాం అని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య వెల్దుర్తి మండలం జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## యర్రబాలెంలోని రేషన్ కేంద్రంలో జూన్ నెల రేషన్ ప్రారంభించిన ఆర్.కృష్ణ చౌదరి





**జనసముద్రంన్యూస్, జూన్ 3, వెల్దుర్తి మండలం**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో జూన్ నెల రేషన్ ని రేషన్ కేంద్రంలో టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ చౌదరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం తక్కువ ధరకు నిత్యావసర సరుకులు అందించటం జరుగుతుంది, కావన అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ రాయంకుల వెంకట్రావు, విఏఓ కోటయ్య , ముష్టిపల్లి వీరయ్య , కామినేని చిన్న సైదయ్య మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ చైర్మన్ గా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎంపిక పట్ల హర్షం



**జనసముద్రంన్యూస్, జూన్ 3, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, పల్నాడు జిల్లా**

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ చైర్మన్ గా నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా జరిగిన స్వరనీరాజనం పాటల పోటీలు కార్యక్రమం

- పాల్గొన్న పలువురు జర్నలిస్ట్ సహోదరులు



**జనసముద్రంన్యూస్, జూన్ 3, మాచర్ల**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ప్రముఖ సినీ గాయకుడు, గానగంధర్వుడు కీ.శే. ఎస్పీ బాలసుబ్రమణ్యం 79వ జయంతి సందర్భంగా పట్టణం లోని మానకొండ కళ్యాణ మండపంలో డా. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి పాటల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యధికంగా సింగర్స్ పాల్గొని బహుమతులు గెలుపొందారు. ఏపీయూడబ్ల్యూజే సమక్షంలో నిర్వహించినటువంటి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు మాట్లాడుతూ ఇంతటి అహ్లాదకరమైనటువంటి వాతావరణాన్ని ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి గల కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సహోదరులు అందరూ పాల్గొన్నారు.

## ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు ని కలిసిన సినీ హీరో నాగార్జున



**జనసముద్రంన్యూస్, జూన్ 3**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని సినీ హీరో అక్కినేని నాగార్జున ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కలిశారు. తన చిన్నకొడుకు అఖిల్ వివాహ కార్యక్రమానికి తప్పకుండా రావాలని వివాహ ఆహ్వానపత్రిక ను సీఎం చంద్రబాబు కి నాగార్జున అందించారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా రైతు సదస్సును జయప్రదం చేయండి



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 4**

అల్లూరి జిల్లా కూన వరం ఈనెల 8/ 6/ 2025న ఆదివారం నాడు ఏఎస్ఆర్ జిల్లా బిజెపి కిషన్ మోర్చా జిల్లా స్థాయి సదస్సు కూనవరం మండలం టేకుల బోరు లోని ఉదయభాస్కర్ సినిమా హాలు ప్రాంగణంలో జరుగుతుంది ఈ సదస్సుకి కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు చిగురుపాటి కుమారస్వామి గారు అధ్యక్షులు. పాకాల పాటి రవి రాజు గారు రాష్ట్రప్రధాన కార్యదర్శి మరియు బిజెపి ఏ ఎస్ ఆర్ జిల్లా కార్యదర్శి మఠం శాంతకుమారి గారు ఏపీ %ర్% కమిషన్ చైర్మన్ శ్రీ సోల్లా బొజ్జి రెడ్డి గారు. హాజరు అవుతున్నారు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల వెంకట రామారావు గారు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య.కారం ధారయ అసెంబ్లీ కో కన్వీనర్. నోముల సత్యనారాయణ జిల్లా కిషోర్ మోర్చా ప్రధాన కార్యదర్శి కరక పవన్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నారు

ఇట్లు
**నోముల రామారావు .పాయం.వెంకయ్య కరకపవన్ కుమార్**

## కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు అండగా జనసేన...

**జన సముద్రం న్యూస్ చిలమత్తూరు (జూన్ 04)**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు..ప్రమాదవశాత్తు మరణించిన హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలంలోని మొరంపల్లి గ్రామం క్రియాశీలిక కార్యకర్త శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులకు రూ.మంగళగిరి పార్టీ కార్యాలయంలో. 5,00,000/- లక్షలు,చొప్పున పరిహారం అందజేసిన..ఎమ్మెల్సీ నాగ బాబు .ఆవేదన రగల్చిన ఆలోచన నుంచి పుట్టిందే ప్రమాద బీమా, జనసేన పార్టీ ప్రతి క్రియాశీలక కార్యకర్త కుటుంబానికి బాసటగా నిలుస్తుంది...కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలబటాన్ని బాధ్యతగా తీసుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి కార్యకర్తకు బాసటగా ఉంటాం అని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ %ుజ%. వరుణ్,హిందుపురం ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ,చిలమత్తూరు మండల అధ్యక్షులు చిన్న ప్రవీణ్, పాల్గొన్నారు

## కార్యకర్తను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

**గాలివీడు జన సముద్రం న్యూస్**



గాలివీడు మండలం అరవీడు గ్రామం బండక్రిందపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త బుక్కపట్నం గిరి కాలికి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి పొందుచున్నారు. మంగళవారం బుక్కపట్నం గిరి ని స్థానిక నాయకులతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి మొదటి ప్రాధాన్యత కార్యకర్తల క్షేమమే

- ఎం.ఎల్.సి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగబాబు కొణిదెల

**అల్లూరి జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 4**
జనసేన పార్టీ ఎమ్.ఎల్.సి రాష్ట్ర కార్యదర్శి శ్రీ నాగబాబు గారు ఈ రోజు ప్రమాదవశాత్తు మరణించిన జనసైనికుల కుటుంబాలకు ఇన్స్ రెన్స్ చెక్కుల పంపిణీ చేశారు. చింతపల్లి మండలం వాసి కంచర్ల హరికృష్ణ గత సంవత్సరం తీర్థయాత్రలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో విజయవాడ సమీపంలో రోడ్డుప్రమాదంలో దుర్మరణమయ్యారు.మొదటి



నుంచి జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వీరాభిమాని కావడంతో పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు.అధినేత పవన్ కళ్యాణ్ గారు తమ కార్యకర్తల క్షేమం కోసం 500 రూపాయలకు ఏడాదిపాటు 5లక్షల రూపాయలు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి వారి కుటుంబాలకు ప్రమాద భద్రత భీమా సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ మరియు పాడేరు ఇన్చార్జి డా.. గంగులయ్య మాట్లాడుతూ తన సొంత నిధులతో కార్యకర్తల క్షేమంకోసం భీమా పాలసీ ప్రారంభించిన దేశంలోనే తొలి ఏకైక పార్టీ జనసేన పార్టీ అని మారుమూల కుగ్రామాల కార్యకర్తలు కూడా శ్రీ పవన్ కళ్యాణ్ గారిని దేవుడిలా భావిస్తారనీ.ఈ రోజు కంచర్ల హరికృష్ణ కుటుంబానికి పిలిచి చెక్కుల పంపిణీ ఎమ్మెల్సీ శ్రీ నాగబాబు గారు చేయడం కార్యకర్తలను ఉత్తేజితులను చేసిందన్నారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్,చింతపల్లి మండలం ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి,యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను హరికృష్ణ కుటుంబ సభ్యులతో ఈ రోజు మంగళ గిరి జనసేన పార్టీ ఆఫీస్ లో హాజరయ్యారు.

# వృద్ధులు మరియు దివ్యాంగులు రేషన్ షాపులకు రావలసిన అవసరం లేదు.....

- 65 సంవత్సరాల పైబడిన వారికి, మరియు దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ....
- 65 సంవత్సరాల వయసు పైబడిన మరియు వికలాంగుల కార్డులలో 03 రోజులలోనే 57.79 శాతం కార్డులకు రేషన్ సరుకుల పంపిణీ....
- ....జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, జన సముద్రం న్యూస్ జూన్ 03:**
65 సంవత్సరాల పైబడిన వారికి, మరియు దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ జరుగుతుందని, వారు రేషన్ షాపుల వద్దకు రావాల్సిన అవసరం లేదని అన్నమయ్య జిల్లాలో జూన్ మాసం మొదటి 03 రోజులలోనే



వికలాంగులు మరియు 65 సంవత్సరాల పైబడిన వారి మొత్తం కార్డులలో 57.79 శాతం కార్డులకు రేషన్ సరుకుల పంపిణీ పూర్తయిందన్నారు. మంగళవారం సాయంత్రం అన్నమయ్య జిల్లాలో చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ పై పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..... అన్నమయ్య జిల్లాలో మొత్తం 1123 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని, మొత్తం రేషన్ కార్డులు 4,97,969 ఉన్నాయని, మొత్తం రేషన్ కార్డుల ద్వారా 14,82,094 మంది సభ్యులు రేషన్ ద్వారా లబ్ది పొందనున్నారని పేర్కొన్నారు. ఇందులో 65 సంవత్సరాల పైబడిన కార్డుల సంఖ్య 53,707 గా ఉందని, ఈ కార్డుల ద్వారా 69,336 మంది సభ్యులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ప్రతినెల 01 నుండి 15 తారీకు వరకు ఉదయం 08 నుండి 12 గంటల వరకు సాయంత్రం 04 నుండి 08 గంటల వరకు రేషన్ పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. ఏక లేదా ద్విసభ్య కార్డులలోని వారి వయస్సు 65 సంవత్సరాల పైబడి వారికి, దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే రేషన్ పంపిణీ ఒకటో తేది నుండి 05 వతేది వరకు 12 గంటల నుండి 4 గంటల మధ్య సమయములో పంపిణి చేయబడుతుందన్నారు. వృద్ధులు మరియు దివ్యాంగులు రేషన్ షాపులకు రావలసిన అవసరం లేదు.....65 సంవత్సరాల పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగుల ఉద్దేశించి మాట్లాడుతూ వీరెవ్వరు రేషన్ షాపులకు రావాల్సిన అవసరం లేదని రేషన్ డీలర్ వారి ఇంటి వద్దకు రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేస్తారని పేర్కొన్నారు. వృద్ధులకు మరియు దివ్యాంగులకు ప్రతి నెల మొదటి 05 రోజుల లోపే రేషన్ సరుకుల పంపిణీ పూర్తి కానుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో 85% హామీలను ఎగనామం పెట్టిన జగన్ సర్కార్

- వెన్నుపోటు గొడ్డలి వేటు పేటెంట్ జగన్ రెడ్డి దే
- కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్ళించడానికి ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా
- తొలి ఏడాదిలో 10, శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం
- ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 3:**
గతంలో జగన్ సర్కార్ తమ పాలనలో 85% హామీలను కూడా అమలు చేయకుండా ఎగనామం పెట్టడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ.... బీసీ సామాజిక వర్గానికి చెందిన జింక వెంకట నరసయ్య తన బైరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైండ్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేశాడన్నారు. బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బైరైటీస్ యజమాని అయ్యారు. కాంగ్రెస్ ను అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకుని అదే పార్టీకి



వెన్నుపోటు పొడిచి వైసిపి పార్టీని స్థాపించాడు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడు. ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలివేటుతో నరికి చంపిన కిరాతకుణ్ణి కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గంటెసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడు. ఐదేళ్ల పాలనలో 85% హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు. మద్యపాన నిషేధం పై మాట తప్పి మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి వెన్నుపోటు పొడిచాడు. మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడు. అన్న క్యాంటీన్లు రద్దుచేసి పేదలను కార్మికులను వెన్నుపోటు పొడిచాడు.
బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడు. కూటమి పాలనలో తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే నాలుగు వేల పింఛన్ పెంచి అమలు చేశాం నెలకు రు 2720 కోట్లు ఏడాదిలో రూ 34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. 16.347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకం చేసి మాట నిలబెట్టుకున్నాం. దీపం 2 కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం ఇప్పటికె కోటి సిలిండర్లు ఇచ్చాం ఈ పథకం కోసం ఏడాదికి రూ. 2684 కోట్లు ఖర్చు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టాం. ఇప్పటికీ రూ 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్లు రోడ్లు వేశాం. మళ్లీ వర్షాలు వచ్చాయి దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తాం ఇది నిరంతర ప్రక్రియ గత ప్రభుత్వం లాగా వదిలేయము. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసి 217 జీవో రద్దు చేశాం. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ 20వేల ఆర్థిక సాయం కింద రూ 2509 కోట్లు ఇప్పటికే అందజేశాం. 203 అన్న క్యాంటీన్లను తెరిచాము. 21, దేవాలయాల్లో నిత్య అన్నదానం చేస్తున్నాం. చెత్త పన్ను రద్దు చేశాం. గత ప్రభుత్వం పన్ను వేసింది కానీ... 83 లక్షల టన్నుల చెత్త తీయలేదు. ధాన్యం రైతులకు గల ప్రభుత్వం బకాయి పెట్టిన రూ 1674 కోట్లు విడుదల చేశాం. కూటమి ప్రభుత్వంతో రూ 990 కోట్లు పంచాయతీలకు కేటాయింపు రూ 4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. 94 కేంద్రా ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించాం. 2025 -26 బడ్జెట్లో బీసీల కోసం రూ 47. 456 కోట్లు కేటాయించాం. నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ 25 వేలకు పెంచాం. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేసాం. పవర్ లూమ్స్ 500 యూనిట్లు హ్యాండ్లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు గాను మొత్తం 98 వేలు సబ్సిడీ అందిస్తున్నాం. అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. సంక్షేమం అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగ అన్నట్టుగా ఉంది జగన్ ముఠా దుష్ప్రచారాలు తిప్పి కొట్టి అభివృద్ధి సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలి.

# రైతులకు వ్యవసాయం పై అవగాహన...!!

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ జూన్ 3 జనసముద్రం వ్యూస్**





అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలంలో ఉల్లగడ్డ పోడు గ్రామపంచాయతీలో( ఏపీ సీ ఎన్ ఎఫ్ )ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నాచురల్ ఫార్మింగ్. గ్రామస్థాయిలో రైతులకు ఐ సి ఆర్ పి వెంబడి సుమలత అవగాహన కల్పిస్తూ ఋతుపవనాలు ప్రారంభమై వర్షాలు కురుస్తున్న ఈ సమయంలో ( పిఎండిఎస్ )పలురకాల విత్తనాలు భూమిలో చల్లుకునే విధానం గురించి వివరిస్తూ భీడు భూముల్లో, మామిడిలో, పంట ప్రారంభదశలో 25 నుండి 30 రకాల విత్తనాలు వేసుకోవడం వలన భూమికి పలు రకాల పోషకాలు అందడంతోపాటు వానపాములు వృద్ధి చెందడం , నేల పగుళ్ళకు గురికాకుండా ఉండడం, వేడిని తట్టుకోవడం, నేల సారవంతంగా గుల్లబారడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. చంగల్ రాయుడు , లక్ష్మి శ్రావణి కూడా పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తప్పవు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 3**
మండలంలో ఎక్కడ గాని ప్రభుత్వ భూములు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటే కఠి నుంచి తప్పవని తాసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం లక్కిరెడ్డిపల్లి పొలంలోని 705 సర్వే నెంబర్లు2.2 ఎకరాల భూమిలో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 705 సర్వేనెంబర్ లో 2.2 ఎకరాల భూమిని సూర్యనారాయణ రెడ్డికి అనే వ్యక్తికి డికేట్ భూమి ప్రభుత్వం ఇచ్చిందని అయితే ఈ భూమిని ఇప్పటికే ముగ్గురికి విక్రయించారని ప్రభుత్వం ఇచ్చిన డీ కెట్ భూమిని ఎవరికి విక్రయించకూడదని చట్టప్రకారం డికెటు పట్టా భూమిని వీరు ఇతరులకు విక్రయించడంతో ప్రభుత్వము ఆ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు అంతేకాకుండా మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మదన్ మోహన్ రెడ్డి, ఆర్ఐ రాజేష్,విఆర్ఓ కృష్ణయ్య మరియు రెవెన్యూ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది

- ప్రజలకు సంక్షేమ పథకాలు సమృద్ధిగా అందుతున్నాయి
- ఘట్కేసర్ మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కే.వినోద్ కుమార్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.03) జనసముద్రం న్యూస్**
పోచారం మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి పేదల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘట్కేసర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కే.వినోద్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సంక్షేమ పథకాలు సమృద్ధిగా అందుతున్నాయని అన్నారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అర్హులైన సంక్షేమ పథకాలు అందజేయడం 18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు సంతోషంగా ఉన్నారని అన్నారు ఇందిరమ్మ ఇండ్లు పట్టాలతో రేషన్ కార్డులు అందజేయడంతో ప్రజలు సంతృప్తిగా వ్యక్తం చేశారని ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు అన్నారు.ఈ మేరకు పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఎర్ర రాజు,అంజన్ గౌడ్,మోటుపల్లి వెంకటేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమం చరిత్రకం పోత్నక్



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యోగ ఉద్యమకారులను పట్టణ సేవాదళ్ ఆధ్వర్యంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పిట్టల బాలరాజ్ నేతృత్వంలో ఉద్యోగ సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమకారులు ఆర్డీవో శ్రీ కృష్ణారెడ్డి గారిని జిల్లా అధికారి శ్రీ మందాడి ఉపేందర్ రెడ్డి గార్లను పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో సకల జనులతో పాటు ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులది కీలక పాత్రాన్ని కొనియాడడం జరిగింది ఉద్యోగ సంఘాల నాయకులు తెలంగాణ స్వరాష్ట్రం కోసమే లక్ష్యంగా పెట్టుకొని ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర స్థాయి అధికారులు తీవ్రమైన ఒత్తిడి పెట్టినప్పటికీ కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యేంతవరకు ఉద్యోగ సంఘాల నాయకులు సకల జనుల ప్రజా సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు అందరూ ఏకతాటిపైకి వచ్చి తెలంగాణ ఉద్యమం నడిపించడం జరిగింది దీనికి స్పందించిన శ్రీమతి సోనియా గాంధీ గారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెచ్చింది కావున ప్రజా పాలనలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర గణనీయంగా ఉండాలని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేయాలని తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలను బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరడం జరిగింది ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్ పిట్టల బాలరాజ్ కొండల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ బసవయ్య బుచ్చల మైసయ్య దాసరి రవి పాండు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జోరుగా హుషారుగా సాగుతున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి జాతర..

- వైభవంగా ఎల్లమ్మ తల్లికి గౌడ కులస్థుల బోనాలు..
- దశాబ్దాల కల నెరవేరడంతో జోష్ లో గౌడన్నలు..

**చిగురుమామిడి జన సముద్రం న్యూస్ జూన్ 3:**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునప్రతిష్ట సందర్భంగా వారంరోజులుగా గ్రామంలో పండుగ వాతావరణం కొనసాగుతుంది.ఎల్లమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ట,పోచమ్మ బోనాలు,ఎల్లమ్మ తల్లి బోనాలు తదితర పూజ కార్యక్రమలను గౌడ కులస్థులు వైభవంగా నిర్వహిస్తున్నారు.మంగళవారం ఎల్లమ్మ బోనాలు,ఘట్టం తీయుట,4న ఎల్లమ్మ తల్లి కళ్యాణంను శ్రీరామక శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వివిధ రకాల వేషధారణలతో డప్పు చప్పుళ్ల శివసత్తుల పూనకాల మధ్య ఎల్లమ్మ తల్లికి బోనాలను గౌడ కులస్థులు ఫుల్ జోష్ లో తీసుకెళ్లారు.చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరను విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటున్నారని గౌడ సంఘ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి మల్లేశం గౌడ్,నారగోని శ్రీనివాస్, బుర్ర సదానందం,పైడిపల్లి కుమార్,పైడిపల్లి రాములు, కొమ్మరే లక్ష్మయ్య,జాగిరి కుమార్, పైడిపల్లి వెంకన్న,తోడేటి శ్రీనివాస్,పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్,మార్క రాజ్ కుమార్ గౌడ్



తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 04,జూన్.2025


# హనుమకొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యదర్శిగా కొంగంటి రాజకుమార్

**జనసముద్రం న్యూస్**
**కరీంనగర్ జిల్లా రిపోర్టర్ జూన్ 4// కమలాపూర్**

హనుమకొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండల్ ఉప్పల్ గ్రామానికి చెందిన కొంగంటి రాజ్ కుమార్ ని హనుమకొండ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ కమిటీ ప్రజల కులాలు ప్రవేశించేందుకు మరియు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజనాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది.ముఖ్యంగా సుశక్తి మరియు ఆసుశక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజల గృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు మరియు వారి సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది




SAMACHARA HAKKU CHATTAM SADHANA COMMITTEE
(Regd. No. 1094/24)
Office : H.No. 3-359, Sri Dwarakamai Colony, Meerpet, Hyderabad - 500 097. TS.
Email : samacharahakkuchattamsadhana@gmail.com

Dr. Chanti Mudhiraj
Founder & National Chairman
Cell : 7801001004

To,
Sri. Kongati Raj Kumar,
S/o Kongati Ilaiah,
H.NO: 11-195,
Uppalpalle,
Kamalapur,Uppal,
Hanumakonda District,
Telangana State,
Pincode:505101.

Sub:Nomination of **Sri. Kongati Raj Kumar** as **Secretary** of **Hanumakonda District** of Samachara Hakku Chattam Sadhana Committee – Orders Issued - Reg.

As Per the approval of **National President, Sri Dr.Chanti Mudhiraj,** I here by nominate **Sri Kongati Raj Kumar** for the post of **Hanumakonda District Secretary** of **Samachara Hakku Chattam Sadhana Committee.**

Hence you are requested to work under the activities of Samachara Hakku Chattam Sadhana Committee to solve the grievances of the peoples belongs to Organized and Un-Organized sectors to get the benefits provided under the Right To Information -Act and to make efforts for the welfare of family members of the peoples and to strengthen the Samachara Hakku Chattam Sadhana Committee Organization on par with the instructions of the under Signed.

Dr. CHANTI MUDHIRAJ
Founder & National Chairman
Samachara Hakku Chattam Sadhana Committee
Regd. No. 1094/24, NITI AAYOG TS/2025/0585660
MSJE NGO ID TG/00043492
MSME UDYAM TS-09-0134081

02/06/25
(Dr.Chanti Mudhiraj)
National President

Copy Submitted to:
The District Collector Hanumakonda District.
All Concerned Government Officers in Hanumakonda District.
The Commissioner of Police, Warangal Police Commissionerate.
To all Station House Officers of Police Stations Under Hanumakonda District.

అని అన్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను అంకితంగా ఉపయోగించుకుంటారని తెలిపారు.అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి సురా స్రవంతి రాష్ట్ర అధ్యక్షురాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కొరకై టీఎస్ యుటిఎఫ్ ప్రచార జాత

**జనసముద్రం న్యూస్,జూన్ 4**
**యాదాద్రి భువనగిరి జిల్లా :**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కొరకు చేపట్టిన ప్రచార జాతను జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు గారు ప్రారంభించి మాట్లాడుతూ, సామాజిక స్పృహ కలిగిన సంఘంగా టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కొరకై ప్రచార జాత నిర్వహించడం అభినందనీయం,ఈ సంవత్సరం జిల్లాలో ఎస్ఎస్సి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించి రాష్ట్రంలో జిల్లాను ఏడవ స్థానంలో నిలిపినటువంటి ఉపాధ్యాయులను అభినందిస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన, అన్ని విలువలతో కూడిన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ గారు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రచార జాత నిర్వహిస్తున్నామని, హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తున్నటువంటి టీఎస్ యుటిఎఫ్ కేవలం హక్కుల కొరకే కాదు బాధ్యతల కొరకు కూడా నిలబడుతుందని తెలియజేశారు,

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడం





అనేది బాధ్యతగా తీసుకొని ఈరోజు జిల్లాలో ప్రచార జాత నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలోఎల్కేజీయూకేజీతరగతులుప్రారంభించాలని, తరగతి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రాథమిక విద్య బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ఆడిడి కమిటీ కన్వీనర్ జే యాకయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపి తమ ఆదాయంలో ఎక్కువ మొత్తం ఫీజులు చెల్లించి అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్య అందుతుందని అందువల్ల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల పంపించాలని, రాబోయే కాలంలో మనమందరం కలిసి ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని సౌకర్యాల సమకూర్చు కొనుటకు కోసం కృషి చేద్దాం అని అన్నారు.

ఈకార్యక్రమంలోజిల్లావిద్యాధికారి కె సత్యనారాయణ , టీజీజెఏసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, టి ఎస్ ఎం ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే మమత, కోశాధికారి బి ముత్యాలు, కార్యదర్శులు కె రాజగోపాల్, ఎస్ సుధర్మారెడ్డి, కే రవికుమార్, జీవీ రమణారావు, శ్రీదేవి, జిల్లా కమిటీ సభ్యులు సంగు వనిత, పి గోపాలకృష్ణ, డి వెంకన్న, బి నర్సిరెడ్డి, డి రవి, సుదర్శన్ రెడ్డి, పి మురళి, సయ్యద్, కె వెంకన్న, సీనియర్ కార్యకర్తలు సంజీవరెడ్డి, బాలసుబ్రమణ్యం, జిల్లా విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి పి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ లో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**- భూభారతిలో భూ సంబంధిత సమస్యలు 30 రోజుల్లో పరిష్కారం అవుతాయి**
**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జూన్.04)జనసముద్రం న్యూస్:**

బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన ధరణి ఫోల్డర్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని,

ఆ ఇబ్బందులు తీర్చడానికే భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని పేర్కొన్నారు.భూభారతిలో భూ సంబంధితసమస్యలు30రోజుల్లోపరిష్కారమవుతాయని ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.





ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి,ఎమ్మార్వో శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ ఎంపిటిసి బీబీనగర్ గోలి నరేందర్ రెడ్డి,బీబీనగర్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మహాదేవపూర్ గ్రామ సీనియర్ నాయకులు దండెం ప్రభాకర్,దేవాలయ కమిటీ చైర్మన్ శివారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల రమేష్,నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,దూడల మధు,యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,సోమ శివకుమార్,కొలను నిఖిల్ రెడ్డి,అరిగే శ్రీధర్,ఉప్పలంచిశ్రీకాంత్,పంజాలసదానంద్,సుదర్శన్,సాయినాథ్,విజయ్,ప్రభుత్వ అధికారులు,గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల రమేష్,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మండల సీనియర్ నాయకులు వివిధ సంఘాల అధ్యక్షులుగ్రామప్రజలుమొదలగువారు పాల్గొన్నారు.

# బుద్దారం,అడ్కిచెర్లలో ప్రారంభమైన భూ భారతి రెవెన్యూ సదస్సులు





**జనసముద్రం న్యూస్, (జూన్4) పెద్దేముల్ :**

నూతన రెవెన్యూ చట్టం భూ భారతి అమలులో భాగంగా ప్రజల వద్దకే రెవెన్యూ సిబ్బంధి అనే నినాదంతో సమస్యల పరిష్కరం కై పెద్దేముల్ మండల కేంద్రంలో మొదటి రోజులో భాగంగా బుద్దారం,అడ్కిచెర్ల గ్రామాల్లో స్థానిక ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్ అధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.భూ రికార్డ్ లల్లో సమస్యల లోటు పాట్లు సరిచేయుటకు ఇతర భూ సమస్యల పరిష్కరం కై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.భూముల రికార్డుల్లో కానీ సర్వే నంబర్లలో తప్పు ఉన్న అసైన్డ్ భూముల దరఖాస్తుల స్వీకరణ లాంటి వాటి పరిష్కరం కై దరాఖాస్తులను రెవెన్యూ సదస్సులల్లో ఇవ్వాలని ఎమ్మార్వో తేలిపారు.భూ సమస్యలు ఎవైనా రైతులకు సంబందించి ఉంటె అట్టి సమస్యలను అధికారులు ఉచితంగానే పరిష్కరిస్తారని తేలిపారు.

సంబందిత అధికారులు దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ రెవెన్యూ సధస్సులుజూన్20వరకుకోనసాగుతాయనితేలిపారు. మండలంలో అయితే రెవెన్యూ సదస్సులు అధికారులు రెండు గ్రూపులుగా ఏర్పడి సదస్సులు నిర్వహిస్తున్నారని తేలిపారు.

ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ రిచర్డ్ సైమన్స్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అవినాష్,రమేష్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి,రికార్డ్ అసిస్టెంట్లు మహేష్, హరీష్,లక్ష్మి మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలు డ్రగ్స్ గంజాయి బెట్టింగు కు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం.

## ఎన్ వి రాకేష్ పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**కామేపల్లి జనసముద్రం జూన్ 4:**

చెడు వ్యసనాలు వద్దు పోరాటాలే ముద్దు నినాదంతో DYFI ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు PYL జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు.డ్రగ్స్,చెడు వ్యసనాలు, ఆన్లైన్ బెట్టింగ్ నుండి యువతను చైతన్య చేసేందుకు DYFI జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన యువ చైతన్య సైకిల్ యాత్ర మరియు యాత్ర బృందానికి %ళూ% జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలులేకపోవడం వలనే యువత పక్కదారులు





పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు చెడు వ్యసనాలకు డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారన్నారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకుఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల భవిష్యత్తులోవామపక్షయువజనసంఘాలఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాడుతామని వారు హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం





**జనసముద్రం న్యూస్,జూన్ 4 యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరి పట్టణం ఏకే ప్యాలెస్ లో భువనగిరి పట్టణం మరియు మండలానికి చెందిన 1200 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపినారు .ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ చిస్తీ పిసిసి ప్రధాన కార్యదర్శి కోట్ల ప్రమోద్ కుమార్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ , పోచం చెప్పి వెంకటేశ్వర్లు అధ్యక్షుడు కూర వెంకటేష్ మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి చిక్కుల వెంకటేశం రాంపల్లి కృష్ణా కకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ అధికారులు, జిల్లా కలెక్టర్ హనుమంతరావుస్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ భాస్కరరావు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**- విద్యారంగాన్ని విస్మరించడంలో బి ఆర్ఎస్, కాంగ్రెసులకు తేడా లేదు..**
**- ఏ ఐ ఎస్ ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్..**

**జనసముద్రం న్యూస్ జూన్ 4 , ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్కతుర్తి మండల విద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో ఆపరేటర్ సురేష్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయలేదని విమర్శించారు.

ఈనెల జూన్ 12న ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందునసమస్యలవలయంలో ప్రభుత్వ పాఠశాలలో కొట్టుమిట్టాడుతున్నాయని విద్యార్థులను వంచించడంలో బిఆర్ఎస్కుకాంగ్రెస్ కు పెద్ద తేడా లేదని విమర్శించారు. రానున్నది వర్షాకాలమని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొన్ని బిల్డింగ్స్ శిధిలావస్థలో ఉన్నాయని అట్లాంటి పాఠశాలల బిల్డింగులను గుర్తించి డిస్మెటల్ చేసి నూతన భవనాలను నిర్మించాలని అదేవిధంగా



తరగతులకు అనుగుణంగా టీచర్స్ ను నియమించాలని పాఠశాలలో పరిశుభ్రత కోసం స్కాంవెంజర్స్ లను నియమించాలని కొన్ని పాఠశాలలకు ప్రహరీ గోడలు కిటికీలకు జాలీలు కరెంటు సదుపాయాలు లేదా వాటర్ సదుపాయం వాష్రూమ్స్ సదుపాయం లేని పాఠశాలలు కూడా జిల్లా కేంద్రంలో ఉన్నాయని తక్షణం వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కొండ చరణ్, పెండ్యాల అరుణ్, చిర్ర సాయి, పెండ్యాల రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం

## హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్



**జనసముద్రం న్యూస్ ,జూన్ 4**

అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్రకు హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 9న కలదని, ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న మధ్యాహ్నం 2 గంటలకు హుజురాబాద్ బస్ స్టేషన్ నుంచి బస్ బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం, మరుసటి రోజు 10వ తేదీన రాత్ వరకు అరుణాచలం చేరుకుని, 11వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షి అనంతరము తిరిగి సాయంత్రం 4 గంటలకు ఆరుణాచలంలో బయలుదేరి 12వ తేదీన హుజురాబాద్ కి బస్ చేరుకుంటుందని డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.4,500/-, పిల్లలకు రూ.3,800/- గా నిర్ణయించబడినదని, అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9441404841 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ

**జనసముద్రంన్యూస్ . ఏ హరి. జూన్.4**

కూటమి ప్రభుత్వం ఏర్పడి అయినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని ఎందుకు వెన్నుపోటు దినం కార్యక్రమం ఈ నెల నిర్వహిస్తామని వైసిపి నాయకులు పేర్కొన్నారు ఎందుకు సంబంధించి పోస్టర్లను ఆస్కరించారు ఈ నెల 4 నా కాల్ గర్ల్ సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లే వారికి వినత పత్రం నిర్ణయం చూమమన్నారు




ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మాజీ ఎమ్మెల్యే కళావతి విశ్వరాయి కళావతి పాల్గొంటున్నా రు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు.



**కామేపల్లి జనసముద్రంన్యూస్ జూన్ 4:**

వ్యవసాయశాఖ, రాజేంద్రనగర్ వ్యవసాయ విద్యాలయం సంయుక్తంగా నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం కామేపల్లి రైతు వేదిక నందు మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి తారా దేవి మాట్లాడుతూ రైతులు స్వయంగా విత్తనాలు తయారు చేసుకోవాలని అన్నారు. డబ్లయూ జి ఎల్ 44 వరి రకం మినీ కిట్, ఎం జి జి 385రకం మినీ కిట్ లను పంపిణి చేశారు. నాణ్యమైన విత్తనాలను ఎవరికి వారు తయారు చేసుకుని విత్తనాల విషయంలో స్వయం ప్రతిపత్తి సాధించాలని మిగతా వారికి విత్తనాలు పంచాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అన్నారు.

ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కొండాయిగూడెంఅధ్యక్షులుధనియాకులహనుమంతరావు . మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు సింగ్. కామేపల్లి సీఈఓ జి నాగయ్య. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య సీతారాములు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. దమ్మాలపాటిసత్యనారాయణ.మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య.ప్రభుత్వ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## భూముల సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు: తాహాసిల్దార్ సుధాకర్

**కామేపల్లి జనసముద్రం జూన్4:**



చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న భూమి హక్కుల సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాహాసిల్దార్ సుధాకర్ అన్నారు. కామేపల్లి మండలంలోని గరిడేపల్లి , మద్దులపల్లి గ్రామాల్లో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. గరిడేపల్లి1 టీం గా గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న సదస్సుకు మండల తాహాసిల్దార్ సుధాకర్ అధ్యక్షతన సదస్సును నిర్వహిస్తూ , వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ప్రజలు, రైతులు ఎవరైనా సరే భూములకు సంబంధించిన హక్కుల విషయంలో పడుతున్న బాధరపై ఆధారాలతో కూడిన దరఖాస్తులను సమర్పిస్తే అవసరమైనచర్యలుతీసుకుంటూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకుపూర్తిస్థాయి హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల లోని అన్ని గ్రామలో రైతులు, ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో నాయిబ్ తహసీల్దార్ రఫీ, ఆర్ఐలు 1విజయ 2 సక్రు, తో పాటు జూనియర్ అసిస్టెంట్ కన్నమాల శ్రీను, రవి, బాబు సింగ్ అధికారుల బృందం పాల్గొన్నారు.

## జన్నారం మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా గొల్లపల్లి అనూష నియామకం – రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 04**

పెద్దపల్లి కమిషనరేట్ పరిధి, మంచిర్యాల జిల్లా, లక్షెట్టిపేట్ సర్కిల్ జన్నారం సబ్ ఇన్స్పెక్టర్ రాజవర్ధన్ బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చొప్పదండిలో విధులు నిర్వహిస్తున్న గొల్లపల్లి అనూష ను జన్నారం సబ్ ఇన్స్పెక్టర్ గా ఉత్తర్వులు జారీ చేశారు. జన్నారం సబ్ ఇన్స్పెక్టర్ గా గొల్లపల్లి అనూష నియామకమయ్యారు. నూతనంగాని యమకమైన జన్నారంఎస్ఐ అనుషత్వరలో బాధ్యతలను తీసుకోనున్నారు

## వార సంత లో మోటార్ బైక్ మాయం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ

**జనసముద్రం న్యూస్,జూన్4జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:**



తేదీ: 03- 06- 2025 రోజున ఫిర్యాది కాశవీన తిరుపతి తండ్రి: మల్లయ్య వయసు: 36 గ్రామం మాచనపల్లి అను అతడు జమ్మికుంట లోని వారసంత (మంగళవారం) గొర్ల అంగడికి తన గొర్రెని అమ్ముకోవడానికి వచ్చి తన బండి ఫ్యాషన్ ప్రో ఎ.పి.15 బి.డి.1325 గల బండిని అంగడిలో పెట్టి వెళ్లి తన పని ముగించుకొని తిరిగి వచ్చి చూసేసరికి తన బండి కనబడలేదని చుట్టుపక్కల మొత్తం వెతికి చూసిన తన బండి కనపడ లేదని దాని యొక్క విలువ అందాద రూ: 30 వేల రూపాయలు ఉంటుందని తెలపగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. ఎస్.రామకృష్ణ తెలిపారు.

## పెద్దేముల్ మండల వ్యవసాయ కార్యాలయంలో అందుబాటులో జీలుగు విత్తనాలు

**జనసముద్రం ప్రతినిధి పెద్దేముల్ (జూన్4)**

పెద్దేముల్ మండలానికి సంబంధించి వ్యవసాయ కార్యాలయంలో రైతులకు కావలసిన జీలుగా విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఎఓ పవన్ ప్రీతం ఒక ప్రకటనలో తెలియజేసారు

జిలుగు విత్తనాలు 30 కిలోల బస్తా 2137 రూపాయలు కావాల్సిన వారు పెద్దేముల్ మండల వ్యవసాయ కేంద్రంలో సంప్రదించగలరని తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులూ పట్టాపాస్ బుక్,ఆధార్ కార్డు,ఫోన్ నంబర్ తీసుకొనిమిసంబంధిత ఏఈఓ నిసంప్రదించగలరని తేలిపారు.

**సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:**

చంద్రకళ-8977769038,స్వాతి- 8977769037, వినయ్-8977769039,శివరథ్ -8977769040, తేజస్విని -8977769035

## గున్నికుంట్ల నాగారపమ్మ జాతర సందర్భంగా కొండూరు మురళి మోహన్ రాజు ఇచ్చిన విందులో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**సంబేపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 4**




రాయచోటి నియోజకవర్గం ఎగువ రాచపల్లె గున్నికుంట్ల గ్రామం సంబేపల్లె మండలం మంగళవారం రోజు మధ్యాహ్నం రాయచోటి నియోజకవర్గం,సంబేపల్లె మండలం, ఎగువరాచపల్లె , గున్నికుంట్ల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ నాగారపమ్మ తల్లి జాతర సందర్భంగా విందు కార్యక్రమానికి కొండూరు మురళి మోహన్ రాజు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు కి ఆత్మీయ స్వాగతం పలికినారు తదుపరి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు




## అక్షరం" ముక్క రాని "అజ్ఞాని" కి జెండాలు ఎన్నో యం.ఆర్.పి.ఎస్ కి చెందిన ఆ ఇద్దరు వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి






**జనసముద్రం న్యూస్ ,జూన్ 4**
**జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:**

హుజురాబాద్ నియోజకవర్గంలోన ఓ అక్షరం ముక్క రాయలేని ఓ అజ్ఞాని ఎమ్మార్పీఎస్ కార్యకర్త అంటూ చెప్పుకుంటూ మందకృష్ణ మాదిగకు చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా వ్యవహరిస్తుండడం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో చర్చినీయాంశంగా మారింది.

పీకలదాకా మద్యం సేవిస్తూ వివిధ పార్టీల జెండాలను మారుస్తూ సామాన్య జనులను, చదువుకున్న ఉద్యోగులను,ఉపాధ్యాయులనుమోసంచేస్తూఉంటాడు . పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వీళ్ళ ముగ్గరి ప్రవర్తనను గ్రహించి దూరంగా పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ వొడితల ప్రణవ్ కుమార్ కూడా ఈ విషయాన్ని గ్రహించి ప్రజలకు చెరువుగా ఉండాలని కోరుతున్నారు.

ఈ విధంగా యం.ఆర్.పి.ఎస్. జెండా పట్టుకొని మండలానికి ఒకరు, ఇద్దరు ఉంటూనే వివిధ ప్రభుత్వ ఆఫీసులలో చలామణి కొనసాగిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ ఉంటారు.

ఎమ్మార్పీఎస్ జెండా ఒకటేమిటి బి.ఆర్.ఎస్, బిజెపి, కాంగ్రెస్ అంటూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ జెండాలు మోస్తూ మారుస్తూ ఉంటారు.

ఇటీవలనే దళితులపై జరిగే దాడులకు ప్రధాన కారకులవుతున్నారు. అగ్రవర్ణాల వద్ద కొంతమంది బిసి ల వద్ద వంగబడుతూ ఉండడం విశేషం.

వారు ఇచ్చే మద్యానికి, కాసులకు బానిసై దళిత జాతిని తాకట్టు పెడుతూనే ఉన్నారని హుజురాబాద్ నియోజకవర్గం లో పలువురు కార్యకర్తలు తమ తమ ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు.

క్షేత్రస్థాయిలో వారి ప్రవర్తన పై ఎప్పటికప్పుడు మారుతూనే ఉంటుంది. గతంలో ఇల్లందకుంట మండలం లోని టేకుర్తి గ్రామంలో ఓ దళిత యువకుడి పై దాడి జరిగితే బీసీలకు మద్దతు తెలుపుతూ దళితులను దూరం పెట్టిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

విపరీతంగా మద్యం సేవిస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల పెత్తనం చెలాయిస్తూ సైకో ల బిహేవియర్ చేస్తూ ఉండడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఇల్లందకుంట, జమ్మికుంట పోలీస్ స్టేషన్ లలో పోలీసులకు ఇంకా వంగబడుతూ దళిత జాతిని తాకట్టు పెట్టడం ఆనవాయితీగా మారింది.

అక్షరం ముక్క రాని అజ్ఞాని ఎన్నికల సమయంలో బీసీల ఓట్లు, దళిత సామాజిక వర్గానికి చెందిన ఓట్లు నావే అంటూ నేనే కాబోయే సర్పంచి అంటూ చిలుక పలుకులు పలుకుతూ ఉంటాడు.

ఈ విషయం గ్రహించిన కొందరు గత పంచాయతీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పడం జరిగింది.

సదరు ఆ ఇద్దరు యం.ఆర్.పి.ఎస్ వ్యక్తుల ప్రవర్తన తీరుపై సామాన్య జనులు, ఉద్యోగ, వర్గాలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మేధావి వర్గాలు, సామాజిక కార్యకర్తలు, సామాజిక విశ్లేషకులు, మహిళా సంఘాలు, సూచనలు చేస్తున్నాయి.

## రైతులకు భూభారతి అవగాహన సదస్సు

**జనసముద్రం న్యూస్ జూన్ 4 ఎల్కతుర్తి మండల్**




ఎల్కతుర్తి మండల తాసిల్దార్ జగత్ సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆరెపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరు సుదర్శన్ అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు అంబాల ఆర్య రాజ్ బందెల రమేష్ తాడూరి సదానందం నన్నే బోయిన రమేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ.

భూభారతి అవగాహన సదస్సు గురించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక చట్టాలను పార్లమెంటులో ప్రధాని మోడీ బిజెపితీసుకువచ్చి రైతులకు వ్యతిరేకంగాచర్యలకు మద్దతుగా అసెంబ్లీలో కేసీఆర్ మద్దతు తెలిపినారు తెలంగాణ రైతులు ప్రజలు ధరణి తో అనేక రకమైన సమస్యలతో జీవన్మరణ సమస్యలను ఎదుర్కొన్నారు ధరణి తెలంగాణ రాష్ట్ర భారత సమితి బి ఆర్ ఎస్ పాలకుల చుట్టముగా ప్రజల భూములు ప్రభుత్వ భూములు అక్రమంగా తప్పుడు పద్ధతుల్లో పట్టాలు పొందినారు.కాంగ్రెస్ తెలంగాణ సర్కార్ భూభారతి చట్టం కొత్త రెవిన్యూ చట్టం రైతులకు చుట్టముగా ప్రతిగ్రామ గ్రామములో రెవెన్యూ సదస్సులతో రైతులకు ఉన్న భూ సమస్యల పరిష్కారముతో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఇచ్చిన ప్రభుత్వ భూముల సంరక్షణతో చెరువులో కుంటలు వాగులు, హైడ్రా చట్టంతో ప్రభుత్వ భూముల కాపాడుకునే ప్రక్రియను సీఎంరేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్స్ రేయింబవళ్లు అధికారులతో సమీక్ష సమావేశాలతో ప్రజల సమస్య పరిష్కారానికి మార్గం భూభారతి చట్టం ద్వారా ప్రజల సమస్య పరిష్కారంలో భాగమే నేడు బావుపేట గ్రామంలో మండల తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ ఐ లు సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు వీఆర్ఏలు ఆఫీస్ సబార్డినట్లు మొత్తంగా రెవిన్యూ డిపార్ట్మెంట్ప్రజలఆర్జీలనుప్రత్యేకంగాపరిశీలనాత్మకం గా పరిష్కార మార్గముగా చేయుచున్నారు

అంటే దీనికి కారణం పరిపాలన దక్ష ప్రజా సమస్యల పరిష్కారానికి కంకణా బద్ధులైన హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రావణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలో జరుగుతుంది ప్రజలు దీన్ని హర్షిస్తున్నారు

## పేద ప్రజల గుండెచప్పుడు సుగవాసి పాలకొండ్రాయుడు

### కొత్తపేట రామపురంలో రాయలసీమ రారాజు రాయచోటి పెద్దాయన సంస్మరణ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రామాపురం,జనసముద్రం న్యూస్ జూన్ 4**





పేద ప్రజల గుండెచప్పుడు, ప్రజానాయకుడు, పెద్దాయనగా పిలిపించుకున్న మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు గారు బడుగు,బలహీన వర్గాల ఆశాకిరణం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు.మంగళవారం సాయంత్రం రాయచోటి పట్టణంలోని కొత్తపేట రామాపురంలో స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు గారి సంస్మరణ సభను స్థానిక ప్రజలు, నాయకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి K రామాపురం ప్రజల ఆహ్వానం మేరకు హాజరైన ప్రసాద్ బాబు గారు కొత్తపేట రామాపురం,మంగళ కాలనీ,తొగట కాలని వాసులతో కలిసిస్వర్గీయమాజీఎంపీసుగవాసి పాలకొండ్రాయుడు గారి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజవర్గంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పెద్దాయన పాలకొండ్రాయుడు రాజకీయంగా,ఆర్థికంగా అండగా నిలిచారన్నారు. పాలకొండరాయుడు గారితో తమకున్న అనుబంధాన్ని కొత్తపేట రామాపురం వార్డు ప్రజలు పాత రోజులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు.తన తండ్రి వేసిన అడుగుజాడల్లోనే ముందుకు వెళ్లి బడుగు,బలహీనవర్గాలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మీకు ఏ అవసరం వచ్చినా నేనుంటానంటూ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పెరికల రెడ్డన్న,గౌనిపల్లి శ్రీనివాసులు,తుమ్మగింజల వెంకటరమణ, కౌన్సిలర్ భాస్కర్,,మాజీ కౌన్సిలర్ రాంమోహన్,గుట్టబాబు, జయసింహారెడ్డి,సుబ్బారెడ్డి,గుండ్లపల్లి వెంకటేసు, రిటైర్డ్కానిస్టేబుల్నాగభూషణం,ఎల్ఐసి శ్రీనివాసులు, గున్నికుంట్ల బలరాం,పురం రెడ్డయ్య,ఎర్ర శివ, రామాపురంశివ,అంగడిసాయి,సంకారపుశ్రీనివాసులు ,హసనాపురం నాగభూషణం,పోతల ఈశ్వరయ్య, షబ్బీర్,వీరబల్లి ఆంజనేయులు, భాస్కర్,,కోళ్ల ఆంజనేయులు,గోరంట్లరాధా,గున్నుశ్రీనివాసులు, నరేష్,ఆటో సూరి,అంగడి ప్రసాద్,మాలేపురి భాస్కర్, హర్ష,వేంకటాద్రి, దిలీప్,చంటి,పసుపులేటి సురేంద్ర, పాల్గొన్నారు.

## శ్రీవారి మెట్టు వద్ద ఇచ్చే దివ్యదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లు తాత్కాలికంగా మార్పు

**జనసముద్రం న్యూస్,తిరుపతి, మదనపల్లి, 4 జూన్ :**

శ్రీవారి దర్శనార్థం శ్రీవారి మెట్టువద్ద నుండి కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తులకు దివ్యదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లను తాత్కాలికంగా శ్రీవారి మెట్టు వద్ద నుండి అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్ కి మార్చాలని టిటిడి నిర్ణయించింది. ఈ మేరకు ఈ నూతన కౌంటర్లు శుక్రవారం సాయంత్రం నుండి అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లో అందుబాటులోకి రానున్నాయి.

ఇదే అంశానికి సంబంధించి టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు మంగళవారం సాయంత్రం వర్చువల్ సమావేశం ద్వారా టిటిడి అధికారులతో సమీక్షించారు .

**సమావేశం లోని కొన్ని ముఖ్య అంశాలు:**

శ్రీవారి మెట్టు నుండి కాలినడకన వెళ్లే దివ్య దర్శనం భక్తులకు టోకెన్ల జారీ కోసం భూదేవి కాంప్లెక్స్లో తాత్కాలికంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

ఈ నెల 6వ తేదీ శుక్రవారం సాయంత్రం నుండి టోకెన్లుజరీ ప్రక్రియ టోకెన్ల లభ్యత మేరకు ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ప్రారంభం కానుంది.తమ ఆధార్ చూపించి దివ్యదర్శనం టోకెన్లు పొందిన భక్తులు శ్రీవారి మెట్టులోని 1200వ మెట్టు దగ్గర స్కాన్ చేసుకోవాలి.శనివారం శ్రీవారి దర్శనం నిమిత్తం శుక్రవారం సాయంత్రం దివ్య దర్శనం టోకెన్లు మంజూరు చేస్తారు.ఇదే సమయంలో మరోపక్క ఎస్ ఎస్ డి టోకెన్లను కూడా అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లో వాటి కొరకు నిర్దేశించిన కౌంటర్లలో అందిస్తారు.

భక్తుల రద్దీ నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా టిటిడి విజిలెన్స్ మరియు సెక్యూరిటీ, జిల్లా పోలీసులుసమన్వయంతోముందస్తుజాగ్రత్తలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు.

అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద టోకెన్ల జారీ ప్రక్రియ సజావుగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించడానికి అధికారుల బృందాన్ని నియమించి, టోకెన్ కౌంటర్ల దగ్గర ఇబ్బంది లేనివాతావరణం ఉండేలాచూసుకోవాలని ఆదేశించారు.

శ్రీవారి మెట్టు వద్ద నుండి అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్దకు టోకెన్ కౌంటర్ల తాత్కాలిక మార్పు అంశంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు .

భక్తుల సౌకర్యార్థం పటిష్ట క్యూలైన్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .

భక్తులకు అందించే అన్నప్రసాదాలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయా విభాగాధిపతులను సూచించారు. శ్రీవారిసేవకులసేవలనువినియోగించుకోవాలనిఆదేశించారు .ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, తిరుపతి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, టీటీడీ ఇన్చార్జి సీవీఅండ్ఎస్వో మరియు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్రాజు, సీఈ శ్రీ టి.వి. సత్యనారాయణ, ఎస్ఈలు శ్రీ మనోహరం, శ్రీ వెంకటేశ్వరులు, జీఎం(ట్రాన్స్పోర్ట్) శ్రీ శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు శ్రీ లోకనాథం, శ్రీ సెల్వం, శ్రీ గోవింద రాజన్, శ్రీ సోమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram